AKANDA BHOOMI
RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య
సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 169 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 28-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు



ఇజ్రాయెల్ హమాస్ యుద్ధంలో కీలక పరిణామం.. ఆ ప్రాంతాల్లో సీజ్ ఫైర్‌కు ఓకే

## 'ఇది ఎంతో మంది ఆకలి తీర్చేందుకు ఉపయోగపడుతుంది'

### ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

ఆగస్టు 15 నుంచి ఈ పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడి

మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించేలా పథకం రూపొందించామన్న మంత్రి అచ్చెన్నాయుడు

ఏపీలోని తిరుమల నిత్యాన్నదాన కార్యక్రమానికి విజయవాడ నుంచి ఏర్పాటు చేసిన కూరగాయల రథాన్ని జెండా ఊపి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు.



ఏపీలోని తిరుమల నిత్యాన్నదాన కార్యక్రమానికి విజయవాడ నుంచి ఏర్పాటు చేసిన కూరగాయల రథాన్ని జెండా ఊపి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2006 నుంచి ఈ కార్యక్రమం జరగడం చాలా సంతోషంగా ఉంది. గత ఏడాది ఇదే కూరగాయల మిగతా 2లో

## సమాజాన్ని అభివృద్ధి చేయడం ప్రతి పౌరుని సామాజిక బాధ్యత



సమాజాన్ని అభివృద్ధి చేయడంని ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.

అందులో భాగంగా వివిధ వర్గాల సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఎవరి శక్తి మేరకు వారు సేవా కార్యక్రమాలను కొనసాగించాలన్నారు.

హిమాయత్ నగర్ : సమాజాన్ని అభివృద్ధి చేయడంని ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. మిగతా 2లో

## 'అవినీతి సొమ్మును దాచేందుకే బాబు సింగపూర్ వెళ్ళారు'

### ఈ భూ కేటాయింపులో క్రీడ్ ప్రో కో ఉంది.

చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ప్రతీ సందర్భంలోనూ సింగపూర్ పర్యటనే ఉంటుందని, అవినీతి సొమ్మును అక్కడ దాచేందుకే ఆయన అక్కడకు తరచు వెళ్తుంటారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శించారు.

చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వేల కోట్ల రూపాయల భూములను అప్పనంగా కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు.



విశాఖ: చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ప్రతీ సందర్భంలోనూ సింగపూర్ పర్యటనే ఉంటుందని, అవినీతి సొమ్మును అక్కడ దాచేందుకే ఆయన అక్కడకు తరచు వెళ్తుంటారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. మిగతా 2లో

## భారత్-యూకే డీల్ 'గోల్డ్ స్టాండర్డ్'

యూకే వర్సిటీల క్యాంపస్‌లు!

భారత్‌కు చెందిన సున్నితమైన, శ్రమతో కూడిన రంగాలను కాపాడుకునే విధంగా యూకేతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకున్నామని వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు.



భారత్‌కు చెందిన సున్నితమైన, శ్రమతో కూడిన రంగాలను కాపాడుకునే విధంగా యూకేతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకున్నామని వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. మిగతా 2లో

## చాట్‌జీపీటీ సంభాషణలు అనుకున్నంత సేఫ్ కాదు

చాట్‌జీపీటీలో ప్రైవసీపై ఓపెన్ ఏఐ సీఈవో శ్యామ్ ఆల్ట్‌మ్యాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.




చాట్‌జీపీటీలో ప్రైవసీపై ఓపెన్ ఏఐ సీఈవో శ్యామ్ ఆల్ట్‌మ్యాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్లు, లాయర్లు, థెరపిస్టుల వంటి వారి వద్ద ప్రజలు సంభాషణ గోప్యంగా ఉంటుందని, మిగతా 2లో

## థాయ్, కంబోడియా శాంతి చర్చలకు గ్రీన్‌సిగ్నల్

థాయ్‌ల్యాండ్-కంబోడియా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగంలోకి దిగారు.



వాషింగ్టన్: థాయ్‌ల్యాండ్-కంబోడియా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగంలోకి దిగారు. ఆగ్నేయాసియాలో కమ్ముకున్న మిగతా 2లో

## కలిసి కట్టుగా కార్యకర్తలు పనిచేస్తూ ముందుకు సాగాలి




- కూటమి ప్రభుత్వంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు సంచలన వ్యాఖ్యలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కడపలో పర్యటించారు.
- కూటమిలో బీజేపీ భాగస్వామి మాత్రమేనని, ప్రభుత్వం నిర్వహించేది టీడీపీనే అని అన్నారు.

## 'మీరు ఆట మొదలు పెట్టారు.. మేం ముగిస్తాం'




- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వారికి ఉరిశిక్ష వేయాలి
- ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య తెలిపారు.

రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కష్టపడుతోందని వెల్లడి

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ ఎంతలా నాశనమైందో మీకు తెలుసు... రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో మీరంతా చూస్తున్నారు.

చంద్రబాబు గారి పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి... మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రచారం చేసి పెట్టుబడులు రాబడదామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

ఏపీలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నష్టపోయిన రాష్ట్రాన్ని.. పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతుందో అందరూ చూస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు.

## సింగపూర్ ను ఆదర్శంగా తీసుకుని కొత్త విధానాలు అమలు చేస్తున్నాం

### ఆ క్రెడిట్ సీఎం చంద్రబాబుకే.. మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

### ఐదేళ్లలో ఎంత నష్టం జరిగిందో అంతకు వడ్డీతో కలిపి తీసుకువస్తాం

### సింగపూర్ లో తెలుగు డయాస్పొరాతో మంత్రి నారా లోకేశ్ సమావేశం

ఏపీలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నష్టపోయిన రాష్ట్రాన్ని.. పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతుందో అందరూ చూస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు. సింగపూర్ ఓవిన్ ఆడిటోరియంలో APNRT ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. మిగతా 2లో



## సీఎం రమేశ్‌ను కరీంనగర్‌కు తీసుకొస్తా..



- కేటీఆర్, ఎంపీ సీఎం రమేశ్ పరస్పర విమర్శలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు.
- సీఎం రమేశ్ వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డికి సంబంధం లేదని స్పష్టం చేశారు.
- సీఎం రమేశ్‌ను కరీంనగర్‌కు తీసుకొచ్చే బాధ్యత నాది..

కేటీఆర్, ఎంపీ సీఎం రమేశ్ పరస్పర విమర్శలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

## ఆయన లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదు

### జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు

### చర్చ లేకుండా బిల్లు ఆమోదం పొందడంలో కీలక పాత్ర

### దేశంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన నేత

### 'జైపాల్‌రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

ఇక్ఫాయ్, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జైపాల్ రెడ్డి అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత.. మళ్లీ అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమే అని కొనియాడారు.

ముఖ్యంగా కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు.

రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని ఆయన పదే పదే చెప్పేవారని అన్నారు.

జైపాల్ రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్నే తాము ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.

తెలంగాణ కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు.

పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపైనే జైపాల్‌రెడ్డి ఎక్కువ ఆలోచించేవారని, రాజకీయాలలో ధన ప్రవాహం తగ్గించాలని ప్రయత్నించారని రేవంత్ చెప్పారు.

ఇక్ఫాయ్, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జైపాల్ రెడ్డి అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు మిగతా 2లో




## జైపాల్ రెడ్డి నిన్ను గొంగలి పురుగు కంటే హీనంగా చూశారు



- రాజకీయాల్లో నటించడం, డైలాగులు చెప్పడంలో రావు గోపాలరావు, కోటా శ్రీనివాసరావును రేవంత్ రెడ్డి మించిపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఎద్దేవాచేశారు.
- సోనియాగాంధీ అవార్డు గ్రహీత అయిన రేవంత్ మానసిక స్థితిపై ప్రజల్లో అనుమానం ఉందన్నారు.
- రేవంత్ రెడ్డి నటనా కౌశల్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

హైదరాబాద్: రాజకీయాల్లో నటించడం, డైలాగులు చెప్పడంలో రావు గోపాలరావు, కోటా శ్రీనివాసరావును రేవంత్ రెడ్డి మించిపోయారని మిగతా 2లో

## భారత్-యూకే డీల్ 'గోల్డ్ స్టాండర్డ్'

ఇది వాణిజ్య ఒప్పందాల్లోనే 'గోల్డ్ స్టాండర్డ్' అని కొనియాడారు. అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రాముఖ్యతకు ఈ ఒప్పందం అద్దం పడుతుందని చెప్పిన ఆయన.. ఏమాత్రం కాంప్రమైజ్ అవ్వకుండా, భారత్‌కు సాధ్యమైనంత లాభం దక్కేలా ఈ ఒప్పందం చేసుకున్నామని అన్నారు.అలాగే ఎక్కువ మంది శ్రామికులు అవసరమయ్యే డెయిరీ, బియ్యం, చక్కెర తదితర రంగాల్లోకి బ్రిటిష్ కంపెనీలు వచ్చేందుకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టంచేశారు. త్వరలోనే యూకేకు చెందిన ఆరు యూనివర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తాయని గోయల్ ప్రకటించారు. భారత్-యూకే డీల్‌లో 30 అధ్యాయాలున్నాయని, మరే ఒప్పందంలో ఇన్ని చాప్టర్లు ఉన్నట్లు తనకు గుర్తులేదని అన్నారు. ఈ డీల్‌కు భారత కేబినెట్ ఆమోదం కూడా లభించింది. బ్రిటిష్ పార్లమెంటులో కూడా త్వరలోనే దీన్ని ప్రవేశపెడతారని సమాచారం.

## చాట్‌జీపీటీ సంభాషణలు అనుకున్నంత సేఫ్ కాదు

కానీ ఆ రూల్స్ చాట్‌జీపీటీకి వర్తించవని ఆయన స్పష్టంచేశారు.అందుకొని తాము ఈ డేటాను ఎక్కడపడితే అక్కడ ప్రచురించకపోయినా.. ఏదైనా కోర్టు కేసుల వంటి ఘటనల్లో ఆదేశాలు అందితే సదరు యూజర్ చాట్ హిస్టరీ మొత్తాన్ని కోర్టుకు అందజేయాల్సి ఉంటుందని వివరించారు.'చాట్‌జీపీటీతో తమ వ్యక్తిగత విషయాలను, సమస్యలను చాలా మంది యువత పంచుకుంటున్నారు. అయితే ఇవన్నీ పూర్తిగా గోప్యంగా ఉండటం కుదరదు. కోర్టులు ఆదేశిస్తే ఈ వివరాలన్నీ ఇవ్వాల్సి ఉంటుంది. ఏఐ రంగంలో ఇంకా అంత గోప్యత లేదు' అని ఆల్ట్‌మ్యాన్ చెప్పారు. కోర్టు కేసుల సమయంలో ఇది యూజర్ల ప్రైవసీకి ఇబ్బందికి కలిగించే అవకాశం ఉందన్నారు.

## థాయ్, కంబోడియా శాంతి చర్చలకు గ్రీన్‌సిగ్నల్

యుద్ధ మేఘాలను తన మధ్యవర్తిత్వంతో విరమింపజేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. రెండు దేశాల మధ్య జరుగుతున్న ఘర్షణలకు త్వరలోనే ముగింపు పడనుందని ట్రంప్ చెప్పారు. ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమణ చర్చలకు అంగీకరించాయని వెల్లడించారు.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా.. కాల్పుల విరమణకు సంబంధి కంబోడియా ప్రధాని హున్ మానెట్, థాయ్ తాత్కాలిక ప్రధాని ఫుమ్తామ్ వెచాయాచాయ్‌లతో మాట్లాడానని.. ఇరువురు తక్షణ కాల్పుల విరమణకు, శాంతి నెలకొల్పేందుకు అంగీకరించారని చెప్పారు. వారు వెంటనే సమావేశమై చర్చించేందుకు సమ్మతించారన్నారు. అయితే ఇరు దేశాల మధ్య మధ్యవర్తిత్వం ఎవరు వహిస్తారు, శాంతి చర్చలు ఎక్కడ జరుగుతాయని వివరాలను ఆయన వెల్లడించలేదు. కాగా, కాల్పుల విమరణకు సూత్రప్రాయంగా సుముఖతను వ్యక్తం చేసినట్లు థాయ్‌లాండ్ తాత్కాలిక ప్రధాని ఫేస్‌బుక్ వేదికగా వెల్లడించారు.

## సీఎం రమేశ్‌ను కరీంనగర్‌కు తీసుకొస్తా..

సీఎం రమేష్ వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డికి సంబంధం లేదని స్పష్టం చేశారు. సీఎం రమేశ్‌ను కరీంనగర్‌కు తీసుకొచ్చే బాధ్యత నాది.. చర్చకు కేటీఆర్ సిద్ధమా? అని సవాల్ చేశారు. దమ్ముంటే టైమ్, డేట్‌ను కేటీఆర్ ఫిక్స్ చేయాలని అన్నారు. కేటీఆర్‌కు సీఎం రమేశ్ ఆర్థికసాయం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు.. అయినా కూడా విశ్వాసం లేకుండా రమేశ్‌పై వ్యాఖ్యలు చేయడం కరెక్ట్ కాదని అన్నారు. కేటీఆర్ సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీని నడిపే స్థితిలో ఆ పార్టీలో ఎవరూ లేరని.. అందుకే బీజేపీలో విలీనం చేస్తామని గతంలో ఒప్పందానికి వచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు. విలీనం, వారసత్వ రాజకీయాలకు తాము వ్యతిరేకం అని.. అందుకే తిరస్కరించామని చెప్పారు.

## జైపాల్ రెడ్డి నిన్ను గొంగలి పురుగు కంటే హీనంగా చూశారు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఎద్దేవాచేశారు. సోనియాగాంధీ అవార్డు గ్రహీత అయిన రేవంత్ మానసిక స్థితిపై ప్రజల్లో అనుమానం ఉందన్నారు. రేవంత్ రెడ్డి నటనా కౌశల్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఆయన మాటలు వింటే గోబెల్స్ ఆత్మహత్య చేసుకుంటారని చెప్పారు. అబద్ధాలు చెప్పడంలో రేవంత్ రెడ్డి గోబెల్స్‌ను మించిపోయారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైళ్ల శేఖర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, బూడిద భిక్షమయ్య గౌడ్, బీ ఆర్ ఎస్ నేత చింతల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి మాటలు వింటే జైపాల్ రెడ్డి ఆత్మ ఆత్మహత్య చేసుకుంటుందన్నారు. జైపాల్ రెడ్డి ఎన్నడూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదని, తెలంగాణ గురించి మాట్లాడలేదని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని చెప్పారు. అసలు రేవంత్‌ని మనిషిలాగా చూడటానికి కూడా జైపాల్ రెడ్డి ఇష్టపడలేదని, గొంగళి పురుగు కంటే హీనంగా చూశారని విమర్శించారు. రేవంత్ రెడ్డిని జైపాల్ రెడ్డి ముందే కరెక్ట్‌గా అంచనా వేశారని మండిపడ్డారు.'నీలాంటి వెధవలని కేసీఆర్ ఎప్పుడో చూశారు. రేవంత్ రెడ్డిని దిగిపో అని బీఆర్ఎస్ అధినేత ఎప్పుడూ అనలేదు. నీ విషయంలో జైపాల్ రెడ్డి ఏం పాటించారో కేసీఆర్ అదే పాటించారు. ప్రాంతం వాడు ద్రోహం చేస్తే కాళోజీ ఏం చెప్పారో అది చేసి తీరుతాం.

## కలిసి కట్టుగా కార్యకర్తలు పనిచేస్తూ ముందుకు సాగాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ నేడు కడపలో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.కూటమిలో బీజేపీ భాగస్వామి మాత్రమేనని, ప్రభుత్వం నిర్వహించేది టీడీపీనే అని అన్నారు. బీజేపీ జెండా ఎగరెయ్యాలనే తపనతో పనిచేసిన కార్యకర్తల వల్లనే నేడు బీజేపీ అధికారంలో ఉందన్నారు. కలిసి కట్టుగా కార్యకర్తలు పనిచేస్తూ ముందుకు సాగాలని చెప్పారు. కలిసి కట్టుకుగా పనిచేస్తూనే బీజేపీ బలోపేతం దిశగా కృషి చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేయాలని అన్నారు. కార్యకర్తలు జనసేన, తెలుగు దేశంతో కలిసి పనిచేయాలన్నారు.

## 'మీరు ఆట మొదలు పెట్టారు.. మేం ముగిస్తాం'

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య తెలిపారు.ఈ క్రమంలో పెట్టుబడుల కోసం సీఎం సింగపూర్ పర్యటనకు వెళ్లారని పేర్కొన్నారు. ఏపిలో గత వైసీపీ ప్రభుత్వ పాలన పై ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య విమర్శలు గుప్పించారు.ఈ తరుణంలో రాజమహేంద్రవరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. ఇటీవల మద్యం కుంభకోణం కేసులో అరెస్టైన వైసీపీ ఎంపీ మిథున్ రెడకి రేషన్ బియ్యం అక్రమాలతోనూ లింకులు ఉన్నాయని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యఆరోపించారు.ఈ క్రమంలో లిక్కర్ స్కామ్‌లో దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు జరిగిన లావాదేవీలన్నీ బయటపడుతుననాయని అన్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. "మీరు ఆట మొదలు పెట్టారు.. మేం ముగిస్తాం" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో జే బ్రాండ్ మద్యంతో రాష్ట్ర ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వారికి ఉరిశిక్ష వేయాలని గోరంట్ల బుచ్చయ్య కోరారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎందుకు అడ్డుకోలేదు? అని బుచ్చయ్య చౌదరి ప్రశ్నించారు.జే బ్రాండ్ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వారికి ఉరిశిక్ష వేయాలని కోరారు. రాజమహేంద్రవరంలో మీడియాతో ఆయన మాట్లాడారు."వైకాపా నాయకులారా ఖబడ్దార్.. మీరు ఆట మొదలు పెట్టారు.. మేం ముగిస్తాం. ఎంపీ మిథున్‌రెడ్డికి రేషన్ బియ్యం అక్రమాలతోనూ లింకులు ఉన్నాయి.

## తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగింది. అయితే, విస్తృత తనిఖీల అనంతరం ఇది తప్పుడు బెదిరింపు అని తేలింది. ముఖ్యమంత్రి నివాసంపై దాడికి బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు.ఆదివారం ఉదయం చెన్నైలోని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఒక అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు. ఈ సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే చెన్నై నగర పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్‌లతో ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు. నివాసం లోపల, బయట అణువణువు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాల్లోని భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. బాంబు డిటెక్షన్, డిస్పోజల్ బృందాలు సుమారు గంటన్నర పాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి.

## ఇజ్రాయెల్ హమాస్ యుద్ధంలో కీలక పరిణామం.. ఆ ప్రాంతాల్లో సీజ్ ఫైర్‌కు ఓకే

ఇజ్రాయెల్ హమాస్ మధ్య కొనసాగుతున్న వివాదం ఇటీవల తీవ్ర రూపం దాల్చిన తెలిసిందే. గాజాపై నిరంతరం ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతుండటంతో ఆ ప్రాంతంలో తీవ్ర మానవతా సంక్షోభం నెలకొంది.దీంతో ఈ పరిస్థితిని నివారించడానికి ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కీలక నిర్ణయం తీసుకుంది. గాజాలోని మూడు ప్రాంతాల్లో తాత్కాలిక కాల్పుల విరమణ అమలు చేస్తున్నట్టు ప్రకటించింది. దీని ప్రకారం.. అల్-మవాసి, దేయిర్ అల్-బలా, గాజా నగర ప్రాంతాల్లో ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సైనిక కార్యకలాపాలు నిలిపివేయబడతాయి.ఘర్షణతో ప్రభావితమైన పౌరులకు ఆహారం, నీరు, వైద్య సామాగ్రి వంటి అవసరమైన సహాయాన్ని అందించడానికి అనుమతడమే లక్ష్యంగా ఈ డిసిషన్ తీసుకున్నట్టు ఐడీఎఫ్ తెలిపింది. సహాయక వాహనాల రాకపోకలను సులభతరం చేయడం, సురక్షిత మార్గాలను ఏర్పాటు చేయడానికి సైన్యం కట్టుబడి ఉన్నట్టు పేర్కొంది. మరోవైపు ఇజ్రాయెల్ తొలిసారిగా గాజాకు మానవతా సహాయం అందించినట్టు పలు కథనాలు వెల్లడించాయి. గాజాకు పిండి, చక్కెర, మందులు, డబ్బాల్లో ఉన్న ఆహారాన్ని విమానంలో తరలించినట్టు తెలిపాయి.

# ఆయన లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదు

తర్వాత.. మళ్లీ అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమే అని కొనియాడారు. ముఖ్యంగా కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని ఆయన పదే పదే చెప్పేవారని అన్నారు. జైపాల్ రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్నే తాము ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటులోనూ జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని.. ఆయన లేకుంటే తెలంగాణ సాకారం అయ్యేదే కాదని కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవి. 40 ఏళ్ల పాటు అజాతశత్రువుగా కొనసాగారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర మరువలేం. సంస్కరణల అమలుకు కూడా జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారని అన్నారు. ఇవాళ ఐడియాలజీ పాలిటిక్స్ కనుమరుగై.. స్విగ్గీ పాటిలిక్స్ వచ్చాయని అన్నారు. రాజకీయాలు ఇంత స్థాయిలో దిగజారిపోతాయని ఏనాడూ ఊహించలేదని తెలిపారు. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మేనేజ్‌మెంట్ పెరిగిందని చెప్పారు.జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర ఎన్నటికీ మరువలేనిదన్నారు.జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ సాకారమయ్యేది కాదని చెప్పారు. 'జైపాల్‌రెడ్డి మెమోరియల్ అవార్డు' ప్రదానోత్సవానికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైపాల్‌రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో 40 ఏళ్లపాటు ఆయన అజాతశత్రువుగా ఉన్నారని చెప్పారు." సమాచారహక్కు చట్టం రావడంలో జైపాల్‌రెడ్డి కృషి ఎంతో ఉంది. సంస్కరణల అమలుకు కూడా ఆయన ఎంతో తాపత్రయపడేవారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం ఎంతో కృషి చేశారు. తెలంగాణ నుంచి పీవీ నరసింహారావు తర్వాత అంతపేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమే. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని ఆయన చెబుతుండేవారు. తెలంగాణ కోసం జైపాల్‌రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియాగాంధీ కూడా ఓసారి చెప్పారు. ఇవాళ ఐడియాలజీ పాలిటిక్స్ కనుమరుగై.. స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయి. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగింది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన నాయకుడు మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన చొరవే కారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యార్థి నాయకుడిగా, ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్రమంత్రిగా వివిధ హోదాల్లో పనిచేసిన జైపాల్‌రెడ్డి దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హైయ్యర్ ఎడ్యుకేషన్, కేపిటల్ ఫౌండేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో.. రచయిత, ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి 'ఎస్.జైపాల్‌రెడ్డి డెమోక్రసీ అవార్డు'ను ప్రదానం చేసిన అనంతరం సీఎం ప్రసంగించారు.

తెలంగాణలో పీవీ తర్వాత జైపాల్‌రెడ్డే..

జైపాల్‌రెడ్డి పాత్ర లేకపోతే ఇవాళ ప్రత్యేక రాష్ట్రం వచ్చేదే కాదని రేవంత్‌రెడ్డి చెప్పారు. చర్చ లేకుండానే పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందేలా ఆయన ప్రత్యేక పాత్ర పోషించారని, జైపాల్‌రెడ్డి చొరవతోనే తెలంగాణ ఏర్పాటు చేశామని సోనియాగాంధీ కూడా ఒక సందర్భంలో తనతో చెప్పారని తెలిపారు. కాంగ్రెస్‌ను వీడినా, తిరిగి కాంగ్రెస్‌లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప.. పదవుల కోసం ఆయన ఎన్నడూ పార్టీలు మారలేదని చెప్పారు. పెట్రోలియం శాఖ మంత్రిగా దేశానికి ఎంతో సేవ చేశారని, సమాచార శాఖ మంత్రిగా ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారని గుర్తు చేశారు.పార్లమెంటులో రాణించిన వాజ్‌పేయి మొదలుకుని అనేకమంది మేధావుల్లో ఎవరితోనూ జైపాల్‌రెడ్డికి వ్యక్తిగత వైరం లేదని, చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో పీవీ నరసింహారావు తర్వాత అంత పేరు తెచ్చుకున్న నాయకుడు జైపాల్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. దేశ రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం అని, పీవీ, జైపాల్‌రెడ్డి లాంటి వారి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని చెప్పారు.

ఇప్పుడంతా స్విగ్గీ పాలిటిక్స్

పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపైనే జైపాల్‌రెడ్డి ఎక్కువ ఆలోచించేవారని, రాజకీయాలలో ధన ప్రవాహం తగ్గించాలని ప్రయత్నించారని రేవంత్ చెప్పారు. అయితే నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని, దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి మేనేజ్‌మెంట్ పాలిటిక్స్ వచ్చాయని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని, యూనివర్సిటీల్లో విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా 'భారత్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్లు'అనే అంశంపై రాజ్యసభ సభ్యుడు శస్మిత్ పాత్రా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ వీసీ ప్రొఫెసర్ ఎల్.ఎస్.గణేశ్, కేపిటల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి అవార్డులను ప్రదానం చేశారు.

# సింగపూర్ ను ఆదర్శంగా తీసుకుని కొత్త విధానాలు అమలు చేస్తున్నాం

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడ చూసినా తెలుగువారు ఉన్నారంటే ఆ క్రెడిట్ సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రపంచంలో తెలుగు ప్రజలు శాసించేందుకు ఆయన విజనరీ కారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 లక్షల మంది తెలుగు ప్రజలు ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలో తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టింది నందమూరి తారక రామారావు అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.ఆనాడు ఐటీ అంటే కంప్యూటర్లు తిండి పెడతాయా? అని కొందరు విమర్శలు చేశారు. అలాగే, సీఎం చంద్రబాబు ఇంజినీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేసినప్పుడు కూడా విమర్శించారు. కానీ ఈ రోజు ఆ కంప్యూటర్లతోనే తెలుగు వాళ్ళు ప్రపంచాన్ని శాసిస్తున్నారు. ఆది విజనరీ అంటే.. అదీ సీబీఎన్ బ్రాండ్ అని మంత్రి నారా లోకేష్ పునరుద్ఘాటించారు. సింగపూర్‌లో జరుగుతున్న ఈ తెలుగు ప్రవాసుల సమావేశానికి మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, ఇతర ఫార్ ఈస్ట్ దేశాల నుంచి పెద్ద ఎత్తున తెలుగువారు తరలి వచ్చారని తెలిపారు.ఇక, ఏపీలో గత ఐదేళ్లలో సైకో పాలన, విధ్వంస పాలన చూశాం అన్నారు. ఎన్నికల సమయంలో కొందరు దాదాపు ఆరు నెలలు ఏపీకి వచ్చి కష్టపడ్డారు. గతంలో చంద్రబాబు అరెస్టయినప్పుడు ఇదంతా మనకు అవసరమా అని నారా బ్రాహ్మణి అడిగింది. అదే సమయంలో హైదరాబాద్‌లో 45 వేల మంది ఐటీ నిపుణులు చంద్రబాబు వెంట ఉంటామని చెప్పారు. ఐటీ నిపుణులు అండగా నిలబడ్డారు. అదే మాకు కొండంత ధైర్యం ఇచ్చిందని మంత్రి లోకేష్ వెల్లడించారు. తెలుగు జాతి అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా నిలిచేందుకు కష్టపడాలని ఆ రోజే నిర్ణయించుకున్నా అన్నారు. దారి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ ఎంతలా నాశనమైందో మీకు తెలుసు... రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో మీరంతా చూస్తున్నారు.... చంద్రబాబు గారి పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి... మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రచారం చేసి పెట్టుబడులు రాబడదామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో, అంతకు అంత వడ్డీతో కలిపి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.

తెలుగువారిని ప్రపంచపటంలో నిలిపిన చంద్రబాబు

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని, దానిని నిలబెట్టింది ఎన్టీ రామారావు గారని లోకేశ్ పేర్కొన్నారు. తెలుగువారిని ప్రపంచపటంలో నిలిపింది చంద్రబాబు అని, ఆయనే మన బ్రాండ్ అని అన్నారు. ఐటీ గురించి కొందరు విమర్శించినా, చంద్రబాబు ఇంజినీరింగ్ కళాశాలలను స్థాపించినప్పుడు విమర్శించినా, ఈ రోజు అదే కంప్యూటర్లతో తెలుగువారు ప్రపంచాన్ని శాసిస్తున్నారని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల మంది తెలుగు ప్రవాస భారతీయులు ఉండగా, ఫార్ ఈస్ట్‌లో మాత్రమే 3 లక్షల మంది ఉన్నారని, సింగపూర్ సమావేశానికి మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, ఇతర ఫార్ ఈస్ట్ దేశాల నుండి పెద్ద ఎత్తున తెలుగువారు తరలిరావడం మన శక్తికి నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు.ప్రతి దేశానికి, వస్తువుకు ఒక బ్రాండ్ ఉన్నట్లే, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అంటే సీబీఎన్ బ్రాండ్ అని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ బ్రాండ్‌తో ప్రపంచంలో ఎక్కడికెళ్ళినా పెట్టుబడులు వస్తాయని, రాష్ట్రానికి పెట్టుబడులు సాధించే తమ ప్రయత్నాలకు ఎన్ఆర్ఐల సహకారం అవసరమని కోరారు. సింగపూర్‌ను ఆదర్శంగా తీసుకుని నూతన పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నామని, వేగంగా వ్యాపారం చేసేందుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నామని తెలిపారు. దాదాపు 1000 కిలోమీటర్ల తీర ప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలు, హైవేలు, భూములు వంటి అపారమైన వనరులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని, ఇది పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారనుందని చెప్పారు. టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వ, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తున్నాయని, ఎస్ఆర్ఎం, విట్, అమృత వంటి విద్యాసంస్థలు వచ్చాయని, బిట్స్ పిలానీ త్వరలో రానుందని వెల్లడించారు.

# 'ఇది ఎంతో మంది ఆకలి తీర్చేందుకు ఉపయోగపడుతుంది'

రథాన్ని ప్రారంభించడం మహానందంగా ఉందని మంత్రి తెలిపారు. ఎంతో మంది ఆకలి తీర్చేందుకు ఉపయోగపడే ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ఆపదలో ఉన్న వారికి సాయమందించేలా మనందరికీ ఆ వెంకటేశ్వర స్వామి శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 5 రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించబోతున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అన్నవరంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు ఉద్ఘాటించారు."మహిళలు రాష్ట్రమంతా ఉచితంగా ప్రయాణించేలా పథకం రూపొందించాం. 5 రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తాం. ఆటోడ్రైవర్లకు ఆగస్టు 15న ఆర్థిక సాయం చేస్తాం. ఆగస్టు 2, 3వ తేదీల్లో అన్నదాత సుఖీభవ సొమ్ము జమ చేస్తాం. జగన్ ప్రభుత్వం నిలిపేసిన వితంతు పింఛన్లు పునరుద్ధరించాం. అర్హులైన వితంతువులకు ఆగస్టు 1న పింఛన్లు పంపిణీ చేస్తాం" అని అచ్చెన్నాయుడు తెలిపారు. అంతకుముందు శంఖవరం మండలంలోని కత్తిపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒకటి. ఈ పథకం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర అధికారులు, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉచిత బస్సు ప్రయాణ పథకాలపై అధ్యయనం చేయడానికి తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లో పర్యటించారు.చివరికి ఆగస్టు 15 నుంచి ఈ పథకాన్ని ఏపీలో ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ప్రకటించారు. తాజాగా మంత్రి అచ్చెన్నాయుడు ఈ అంశంపై ఒక ముఖ్యమైన విషయాన్ని వెల్లడించారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అన్నవరంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించబోతున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన పునరుద్ఘాటించారు.మహిళలు రాష్ట్రమంతా ఉచితంగా ప్రయాణించేలా ఈ పథకం రూపొందించామని, ఐదు రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ఆటో డ్రైవర్లకు ఆగస్టు 15న ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. అయితే, జిల్లా పరిధిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం వర్తిస్తుందని స్పష్టతనిచ్చారు.

# 'అవినీతి సొమ్మును దాచేందుకే బాబు సింగపూర్ వెళ్తున్నారు'

విశాఖ నుంచి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన అమర్నాథ్.. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వేల కోట్ల రూపాయల భూములను అప్పనంగా కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మధ్య కాలంలో రూ. 3 వేల కోట్ల భూములను వాళ్లకు కావాల్సిన వారికి అప్పగించే పనిలో ఉన్నారని మండిపడ్డారు. ' ఊరు పేరు లేని ఊర్సా కంపెనీకి వేల కోట్ల రూపాయల విలువ గల 60 ఎకరాల భూమి కేటాయించారు. ఆ సంఘటన మరుకముందే మరో 60 ఎకరాల భూమి రియల్ ఎస్టేట్ సంస్థలకు ఇచ్చారు. సత్వ, కపిల్ వంటి వేల కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీలకు కారు చౌకగా భూములు అప్పగించారు.. ఈ భూ కేటాయింపులో క్రీడ్ ప్రో కో ఉంది. ఐటీ కంపెనీలకు కాకుండా రియల్ ఎస్టేట్ సంస్థలకు ఎందుకు తక్కువ రేటుకు భూములు ఇస్తున్నారు. చీకటి ఒప్పందంలో భాగంగానే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన సింగపూర్ వెళ్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును సింగపూర్ లో దాస్తున్నారు. చంద్రబాబు అవినీతి గురించి కోలా కృష్ణ మోహన్ చెప్పారు. చంద్రబాబు ఫ్రెండ్ ఈశ్వరన్ అవినీతి కేసులో జైలకు వెళ్లారు. చంద్రబాబు సింగపూర్ ఈశ్వరన్ కవల పిల్లలులా తిరిగేవారు. ప్రపంచంలో అత్యంత అవినీతి దేశాల్లో సింగపూర్ ఒకటి. అటువంటి అవినీతి దేశంలో చంద్రబాబు వ్యాపారం చేస్తున్నారు. సంపాదించిన అవినీతి డబ్బు దాచేందుకు చంద్రబాబు సింగపూర్ వెళ్లారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక రూపాయి పెట్టుబడి తెచ్చారా?, దుబాయ్ శ్రీనులా, సింగపూర్ చంద్రబాబులా పేరును ఆయన సంపాదించుకున్నారు' అని విమర్శించారు. రాత్రి ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆదివారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆరోపించారు. సాంబార్‌లో కూడా పురుగులు వస్తున్నాయని విద్యార్థినులు చెబుతున్నారన్నారు."గురుకులాల్లో మెనూ ప్రకారం తిండి పెట్టట్లేదు. రేవంత్‌రెడ్డి నుంచి మాటలు కాదు.. చేతలు కావాలి. ఈ సారి కలుషిత ఆహారం కేసులు వస్తే చర్యలు తీసుకుంటానని సీఎం అన్నారు. సీఎం మాటలు అధికారులు వినట్లేదా? దిల్లీకి వెళ్లడానికి ఆయనకు సమయం ఉంటుంది. విద్యార్థుల సమస్యలపై చర్చించడానికి లేదా? ఈ అంశంపై అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చించాలి. మానవహక్కుల కమిషన్, హైకోర్టు ఈ ఘటనల్ని సుమోటోగా తీసుకోవాలి. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది"అని హరీశ్‌రావు అన్నారు.నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌కు గురైన విద్యార్థులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి ఫుడ్ పాయిజన్ ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురుకుల హాస్టల్‌కు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రతిపక్షం పరామర్శించేందుకు వెళ్తుంటే ఎందుకంత భయమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ఆనాడు ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల విద్యార్థిని మృతదేహాన్ని నిర్బంధాల మధ్య హైదరాబాద్ నుంచి తరలించారని తెలిపారు. నేడు ఫుడ్ పాయిజన్ అయి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల విద్యార్థులను దొంగచాటుగా పోలీసుల బందోబస్తు మధ్య తరలిస్తున్నారని మండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థులకు పట్టెడన్నం కూడా పెట్టలేని దిక్కుమాలిన రేవంత్ సర్కారు.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి దుర్మార్గపు ఆలోచనలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు.నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలిక వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరగడంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు. ఫుడ్ పాయిజన్ కు గురై చికిత్స పొందుతున్న బాలికలను హరీశ్ రావు నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలని స్పష్టం చేశారు. "గతంలోనూ ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరిగితే, మరోసారి ఇలాంటివి చోటుచేసుకుంటే చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు... మరి ఉయ్యాలవాడ ఘటన ఎలా జరిగింది? సీఎం ఆదేశాలు అధికారులు పాటించడం లేదా? ఢిల్లీకి వెళ్లడానికి దొరికిన సమయం, విద్యార్థుల సమస్యలపై మాట్లాడేందుకు దొరకదా? ఫుడ్ పాయిజనింగ్ అంశాన్ని అసెంబ్లీలో చర్చకు పెట్టాలి... మానవ హక్కుల కమిషన్, హైకోర్టు వీటిని సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలి... రేవంత్ రెడ్డీ... మాపై కోపం ఉంటే మమ్మల్ని జైల్లో పెట్టండి... అంతేగానీ విద్యార్థుల భవిష్యత్ తో ఆడుకోకండి" అంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

# సమాజాన్ని అభివృద్ధి చేయడం ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

అందులో భాగంగా వివిధ వర్గాల సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఎవరి శక్తి మేరకు వారు సేవా కార్యక్రమాలను కొనసాగించాలన్నారు .హైదరాబాద్ లో హర్యానా నాగరిక్ సంఘ్ (హెచ్.ఎన్.ఎస్) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్'ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎంపీ ఈటల రాజేందర్, హెచ్.ఎన్.ఎస్ అధ్యక్షులు పదమ్ జైన్, సలహాదారులు రామ్ గోయల్, హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పురుషోత్తం అగర్వాల్, ప్రసంగించారు.సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ.. దేశ ప్రగతికి వైద్య సేవలు పునాది లాంటివని, కులం, మతం, ప్రాంతం, భాష అనే బేధాలు లేకుండా వైద్య సేవలు ప్రజలందరికీ అందాలన్నారు. ప్రజలు సమాజంలో తమ విధులు, బాధ్యతలను నిర్వర్తించకుండా హక్కులను అనుభవించలేరని గవర్నర్ స్పష్టం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, అందు కోసం రాజ్ భవన్ ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని గవర్నర్ చెప్పారు. ప్రభుత్వం జారీచేసిన తెల్ల రేషన్ కార్డుదారులకు తమ చికిత్సాలయ్ ఉచితంగా వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపడతామని చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అన్నారు. కార్యక్రమంలో హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పురుషోత్తం అగర్వాల్, ప్రధాన కార్యదర్శి దీపక్ బింజ్రాజ్ ఉపాధ్యక్షులు సుశీల్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి సందీప్ మిట్టల్, కోశాధికారి నారాయణ్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 28-07-2025

## చౌటుప్పల్లో జరిగే సిపిఎం విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి



సిపిఎం జిల్లా నాయకులు ఇక్బాల్ పిలుపు...

**ఆలేరు జూలై 27 (అఖండ భూమి న్యూస్):** జులై 29న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సిపిఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశాలను నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ చెప్పారు. ఆదివారం నాడు ఆయన ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకత్వం హాజరై, భవిష్యత్తు కార్యక్రమాలను చర్చించి, ప్రజా ఉద్యమాలను నిర్వహించడానికి దోహదపడతాయని చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఇతర నాయకత్వం హాజరవుతారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశంలో కులంకుశంగా చర్చిస్తామని వివరించారు. ప్రజలను సమీకరించి, పెద్ద ఎత్తున భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, తార్లపల్లి గణేష్, ఘనగాని మల్లేష్, బొప్పిడి యాదగిరి, చేన్న రాజేష్, కాసుల నరేష్, చెక్క పరుశురాములు, వడ్డేమాన్ విప్లవ, తదితరులు పాల్గొన్నారు....

## కుమ్మరి (శాలివాహన) సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ఆలేరు జూలై 27 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మదనపల్లి గ్రామంలో ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం (శాలివాహన) ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ సూచనల మేరకు నిర్వహించినట్లు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, జిబిలికలపల్లి సత్యనారాయణలు చెప్పారు. ఈ సందర్భంగా వారు కుమ్మరుల కోసం ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పూర్వీకులు సాగించిన సాంప్రదాయ వృత్తులను కాపాడి, భవిష్యత్తు ధరలకు అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు. సంఘ కార్యాచరణలు, మన సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలని అన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జివిలికలపల్లి విష్ణు, ప్రధాన కార్యదర్శిగా విజ్జగిరి హర్షవర్ధన్, ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధరి సత్తయ్య, పరమేష్ (పెద్ద), సాయికిరణ్, పరమేష్ (చిన్న), తదితరులు పాల్గొన్నారు...

## కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా ఈత మొక్కలను నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్





**(సద్దిపేట్ జిల్లా ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా ఈత మొక్కలను నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, ఎక్సైజ్ ,అటవీ శాఖ అధికారులు, ఇతర ముఖ్య నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ బస్వాపూర్ ,పోరెడ్డిపల్లి,నాగ సముద్రాల కి సంబంధించి ఇక్కడ ఈత మొక్కలు నాటడం జరిగింది ఇబ్రహీంపట్నం లో కాటమయ్య కేసులు కిట్స్ ప్రారంభోత్సవం లో ఈసారి ఈత, తాటి మొక్కలు నాటాలని ముఖ్యమంత్రి గారికి చెప్పడం జరిగింది.. వన మహోత్సవం లో 40 లక్షల ఈత ,5 లక్షల తాటి మొక్కలు నాటాలి అని లక్ష్యంగా పెట్టుకున్నాం తెలంగాణ అన్ని గౌడ సంఘాలు ఉపయోగించుకోవాలి Egs కింద గుంత తీసి మొక్క వాళ్ళే ఇస్తారు పంచాయతీ రాజ్ , ఎక్సైజ్, అటవీశాఖ సమన్వయం చేసుకోవాలి టార్గెట్ కంటే ఎక్కువ మొక్కలు నాటాలి రోడ్లకు ఇరువైపులు ఈత మొక్కలు నాటాలి ప్రభుత్వ స్థలాల్లో చెక్ డ్యాంలు ,కాలువల చెరువు కట్టల వద్ద ఈత మొక్కలు నాటాలి ఈ ప్లేస్ కి బోర్ ఇస్తాం.. వాటిని ఉపయోగించుకోవాలి అధునాతన మండువా ఇక్కడ ఏర్పాటు చేయాలి..మంచి కల్లు వస్తె ఆరోగ్యంగా ఉంటారు.. ఇందిరమ్మ ఇళ్లు తులసి ,జామ , నిమ్మ ,మునగ ,కరివేపాకు మొక్కలు నాటాలి ప్రతి ఒక్కరు కుటుంబానికి ఒకరు వచ్చి ఆ మొక్కకు పేరు పెట్టుకోవాలి మొక్కలు నాటడం మన జీవితంలో భాగస్వామ్యం కావాలి

## జీ.పీ.ఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్





**(సంగారెడ్డి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం సంగారెడ్డి జిల్లా కేంద్ర లోని ప్రభుత్వ తారా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పి ప్రావీణ్య పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు. 77 మంది అభ్యర్థులకు గాను,62 మంది హాజరయ్యారని, 15 మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు160 మంది అభ్యర్థులకు గాను 129 మంది హాజరయ్యారని, 31 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు తో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సహాయ సంచాలకులు సర్వే ల్యాండ్ రికార్డు అధికారి ఐనేష్ , ఆర్డీవో రవీందర్ రెడ్డి, పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్, అధికారులు పాల్గొన్నారు.

## 155 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**(శిద్దిపేట్ జిల్లాప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** కోహెడ నుండి తంగలపల్లి క్రాస్ రోడ్డు వయా కూరెళ్ళ వరకు 155 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ .. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు కోహెడ తంగలపల్లి నుండి కూరెళ్ళ వరకు రోడ్డు నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## హుస్నాబాద్ మండలానికి చెందిన నూతన రేషన్ కార్డులు, CMRF, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్.






**(సద్దిపేట జూలై 27 (అఖండ భూమి న్యూస్):** హుస్నాబాద్ పట్టణంలోని శుభం గార్డెన్లో హుస్నాబాద్ మండలానికి చెందిన నూతన రేషన్ కార్డులు, %జవీ=ఖీ%, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కే. హైమవతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీఓ రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బలిశెట్టి శివయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజా, డిఆర్డిఏ సిబ్బంది, మహిళలు తదితరులు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కామెంట్స్ 10 సంవత్సరాలనుండి కొత్త రేషన్ కార్డులు రాలేదుకానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాకు 26 వేల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. హుస్నాబాద్ మండలంలో 1279 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరైనాయి. కొత్త రేషన్ కార్డులతో పాటు పాత రేషన్ కార్డులలో కలిపిన 1882 మంది నూతన సభ్యులతో కలిపి 5600 మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున వచ్చేనెల సన్నబియ్యం సరఫరా చేస్తాము. హుస్నాబాద్ మండలంలో గడిచిన 10 ఇందులో ఒక ఇల్లు రాలేదు. మేము హుస్నాబాద్ మండలానికి 310 ఇండ్లు ఇచ్చాము. అవుసరమైన వారికీ మళ్ళీ ఇస్తాము. ఆడబిడ్డల కండ్లలో ఆనందం చూడడానికి 200 ఉచిత కరంట్, సోలార్ యూనిట్, ఇందిరమ్మ క్యాంటిన్, అమ్మ అదర్శ పాఠశాలల కమిటీలు, మహిళా సంఘాలకు బస్సు,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం తీసుకువచ్చాము. హుస్నాబాద్ నియోజకవర్గం లోని ప్రజలకు ఆరోగ్య సమస్య వస్తే ఆసుపత్రిలో చూపించడానికి హైదరాబాద్ మనిషిని ఏర్పాటు చేశాను. CMRF ద్వారా ప్రైవేట్ ఆస్పత్రిలో ఐన ఖర్చులకు నిధులు మంజూరు చేస్తున్నాము. ప్లాస్టిక్ పళ్లెంలో వేడి అన్నం తింటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నయంగా స్టీల్ సామాన్లను ప్రోత్సహిస్తున్నాము. 13 రకాల స్టీల్ సామానులు గల స్టీల్ బ్యాంక్ ను హుస్నాబాద్ మండలంలో 21 సంఘాలకు పంపిణీ చేస్తున్నాము. ఏ పంక్షన్ ఐనా స్టీల్ సామాన్లు వాడి ప్రజల ఆరోగ్యలను కాపాడండి. ప్లాస్టిక్ వాడితే 1 రూపాయి జరిమాన వేస్తాము. స్టీల్ బ్యాంక్ వాడి ఆరోగ్యావంతమైన హుస్నాబాద్ ను నిర్మించాలి. వనమహోత్సవం కార్యక్రమం ద్వారా తులసి, జమ, నిమ్మ, మునగ, కరివేపాకు మొక్కలను ప్రతీ ఇంట్లో నాటు కోవాలి. మహిళా సంఘాలకు బస్సులను ఇచ్చే భాద్యత నాది.

జిల్లా కలెక్టర్ కే. హైమవతి కామెంట్స్ : ఎన్నో సంవత్సరాలనుండి ఎదురుచూపుల తరువాత ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు మంచిగా కట్టుకుంటున్నారు. త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేయాలి. కొత్త రేషన్ కార్డులనుమంజూరు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు. సమయం లేకున్నా మహిళకు ఆస్తులను అందించాలే ఉద్దేశంతో వచ్చిన మంత్రివర్యులకు ధన్యవాదములు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు 8 కోట్ల రూపాయల విలువైన సోలార్ ప్లాంట్ యూనిట్ ప్రొసీడింగ్, 44 లక్షల రూపాయల విలువైన వడ్డీలేని రుణాల చెక్కును, స్టీల్ బ్యాంక్ లను, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందించారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్...

జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం... అనాధాశ్రమంలో అల్పాహారం పంపిణీ.. తాడే బోయిన రామస్వామి.

**శేరిలింగంపల్లి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మియాపూర్ లో గల గ్రేస్ అనాధాశ్రమంలో,మాత పితృ సమానులైన వృద్ధులకు ఆదివారం అల్పాహారం అందజేయడం తాడే బోయిన రామస్వామి అందజేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ, జూలై 4వ ఆదివారాన్ని జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం గా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. అందులో భాగంగానే నేటి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. సృష్టిలో తల్లిదండ్రులకి మించిన దైవం లేదు అందుకే అనాదిగా ఈ సృష్టిలో ఈ సమాజంలో తల్లి,దండ్రి, గురువు, దైవం మని అంటారు. ఈ సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని ఈ సృష్టికి ఈ సమాజానికి తెలియజేసేవాడు ప్రమద గణాధిపతి అయిన గణపతి స్వామి. తల్లి తన సంతానాన్ని నవమాసాలు మోసి, కనీ, పెంచి, వారిని ఒక పూట పస్తు ఉండైనా సరే నిస్వార్ధంగా, సపర్యలతో పెద్దవాళ్ళను చేస్తుంది.తండ్రి తన సంతాన సర్వతో ముఖాభివృద్ధికి తన చెమటను రుధిరంగా మార్చి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతాడు. తల్లిదండ్రులు నిస్వార్ధపరులు. నేటి యువత స్వార్ధ చింతనతో జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సినది పోయి, స్వార్ధ చింతనతో నిర్లక్ష్యానికి గురిచేసి, అనాధాశ్రమాలపాలు చేస్తున్నారు. ఇది సమాజానికి శుభపరిణామం కాదు. కావున స్వార్ధ చింతనను విడనాడి, తల్లిదండ్రులను అక్కున చేర్చుకోవడమే కాదు, కడదాకా వారికి సపర్యలు చేసే బాధ్యత పుత్ర పౌత్రుల మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ, పాలం శ్రీను,మల్లేశ్వర రావు, బాలరాజు, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.



## పి 4 బంగారు కుటుంబం పథకం పై మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ కి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన వార్డ్ మెంబర్ గుడివాడ మంగ



**గొలుగొండ జూలై 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా అనకాపల్లి జిల్లాగొలుగొండ వైసీపీ నాయకురాలు జక్కు నాగమణి కూటమి ప్రభుత్వం పైనా , బంగారు కుటుంబం పథకం పైన చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యాలు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్న%శీ% లో భాగమే ఇది. బంగారు కుటుంబం అనేది చాలా గొప్ప పథకం మరియు అది పేదవారి కోసం రూపొందించిన సామాజిక సంక్షేమ పథకం. మన గ్రామంలో ఈ పథకం కోసం జరిగిన పి4 గ్రామసభకు హాజరై ఉంటే నీకు దేనికోసం ఒక అవగాహన వచ్చేది. అలాంటి అవగాహన లేకుండా కేవలం పబ్లిసిటీ స్టంట్ కోసం , బిల్డప్ కోసం ప్రెస్ మీట్ ఇచ్చినట్లు తెలుస్తుంది. కూటమి పాలనలో ఒక్క రోజు కూడా ప్రభుత్వ కార్యక్రమంలో కానీ , గ్రామసభలకు కానీ హాజరు కాలేదు.అందుకే ప్రభుత్వ పథకాలపైన , ప్రజా సమస్యల పైన అవగాహన లేకుండా ఇలా మాట్లాడుతున్నావు. అసలు జోగింపేట లో ఎంపీటీసీ ఉన్నరా లేదా అనే అనుమానం ప్రజలకు కలుగుతుంది జోగింపేట అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలంటూ వైస్ ఎంపీపీ కి సవాల్ విసిరిన మంగ గత వైసీపీ ప్రభుత్వంలో జగనన్న హౌసింగ్ పేరుతో జోగంపేటలో ఎంతమందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశావో, ఎంతమందికి ఇల్లు కట్టించి విద్యుత్తు మీటర్లు వేయించావో, ఎంతమందికి ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఇచ్చావో చెప్పు. ఎవరికి ఇష్టం లేకపోయినా తాండవ రిజర్వాయర్ దగ్గర్లో ఎవరికీ ఉపయోగపడని ఇళ్ల స్థలాలు చూపించి, నిధులు వెచ్చించి గ్రావెల్ రోడ్లు, ఉపయోగకరంగా లేని బోరు వేయించి ప్రభుత్వ నిధులు వృధా చేసావు. ఆ స్థలంలో కనీసం ఒక్క ఇల్లు అయినా నిర్మాణం చేపట్టించావా. అది మీ ప్రభుత్వ ఘనకార్యం. జక్కు నాగమణి గారు నిజంగా తమ ఆరోపణలు నిజమేనని నమ్మితే, గొలుగొండ మండల అభివృద్ధిపై, గత ప్రభుత్వం చేసిన పనులపై, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై బహిరంగ చర్చకు రావాలి .మాయమాటలు చెబుతూ , మోసపూరిత పథకాలు కి కేరాఫ్ అడ్రెస్ మీ వైసీపీ పార్టీ. గతంలో జోగంపేట ఎంపీటీసీ గా పనిచేసిన వారు వారి పదవి కాలం లో అనేక పనులు గ్రామానికి చేశారు కానీ ఈ నాలుగేళ్లలో వైస్ ఎంపీపీ గా ఉన్న మీరు జోగంపేటకి ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టావో చెప్పు జోగంపేట గ్రామ పంచాయతీలో గత ఎంపీటీసీ ఎన్నికల్లో అనేక రకాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు మాయమాటలు చెప్పి ఎంపీటీసీ గా గెలిచిన నువ్వు నాలుగేళ్ల కాలంలో ఏం అభివృద్ధి చేశావో జోగంపేట గ్రామ ప్రజలకు తెలియజేయాలి. ఎలాంటి అవినీతికి తావు లేకుండా జోగింపేట పంచాయతీ అభివృద్ధి అంతా టీడీపీ హయంలోనే జరిగింది. కానీ మీ వైసీపీ పాలనలో నువ్వు ఎంపీటీసీ అయిన తరువాత నుండే అవినీతి ఎక్కువయింది. వాసిరెడ్డి బాబ్జి ఇంటి నుండి గాదే చిట్టిబాబు ఇంటి వరకు ఎంపీటీసీ నిధులతో డ్రైనేజీ పనులు చేపడతానని చెప్పి కాలవలు తవ్వకాలు చేపట్టి ఇక్కడ వేసిన మెటీరియల్ కూడా అమ్మేసుకున్నావు. నువ్వా మా టీడీపీ గురించి చంద్రబాబు నాయుడు గారి గురించి మాట్లాడేది. అక్కడ పనులు చేపట్టకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మా టిడిపి ప్రభుత్వ హాయంలోనే జోగంపేట కుమ్మరి కాలనీ నుంచి బీసీ కాలనీ మొత్తం సుమారు 210 మంది కుటుంబాలకు మూడు సెంట్లు ఇల్లు స్థలము, ఇల్లు నిర్మాణం చేపట్టారు. ఇందులో మీ మామ జక్కు అప్పలనాయుడు పేరుపై మూడు సెంట్లు స్థలము, ఇల్లు మంజూరు చేశాం. ఆ స్థలంలో ఉన్నటువంటి పెంకుటిల్లును పడగొట్టి ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టి నివాసం ఉంటున్నావని తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. టిడిపి హయాంలో పూర్తిస్థాయిలో తాగునీరు, ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేశాం. తాగునీటి ట్యాంకు లు నాలుగు నిర్మాణం చేపట్టాం. కానీ ఎంపీటీసీగా మండల వైస్ ఎంపీపీగా కనీసం ప్రజలకు తాగునీరు అందించలేని పరిస్థితుల్లో మీరు ఉన్నారు. ప్రజలకు తాగునీరు అందకపోవడంతో రోడ్లు ఎక్కే పరిస్థితికి వైస్ ఎంపీపీగా తీసుకొచ్చావు. మీరు చేసిన అభివృద్ధి కోస%శీ% , మేము చేసిన అభివృద్ధికోసం దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్నాను.రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు గారు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని గ్రామాల్లో శుభ్రత పరిశుభ్రత గా చెయ్యాలని అధికారులు ప్రసారం సాగిస్తుంటే వైస్ ఎంపీపీ గా జోగంపేట లో మీ ఇంటి ముందు ఉన్న బడి, గుడి వద్ద మీ ఇంట్లో చెత్త అంతటిని కుప్పలగా వేస్తున్న నువ్వు గ్రామాన్ని ఇంకేమీ బాగు చేస్తావు . మీ జగనన్న ఎన్నికల్లో ఎన్నో మాయ మాటలు చెప్పి మోసపూరిత పథకాలతో ప్రజలను మోసం చేశారు. అందుకే మీకు 11 సీట్లే ఇచ్చారు. అది గ్రహించి ఇకనైనా వాస్తవాలు తెలుసుకుని అవగాహనతో మాట్లాడాలని కోరుతున్నాను.

## దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వైసిపి నాయకులు మాట్లాడుతున్నారు



**ఆలమూరు, జూలై 27 (అఖండ భూమి న్యూస్):** రాముడు లాంటి ఎమ్మెల్యే బండారుని విమర్శించే అర్హత జగ్గిరెడ్డికి లేదు.ఆలమూరు మండల కూటమి నాయకులు.ప్రజలు ఛీ కొట్టినా బుద్ధి తెచ్చుకోకుండా దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వైసిపి నాయకులు సిగ్గూ,ఎగ్గూ లేకుండా కూటమి ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని ఆలమూరు తెలుగుదేశం మండల అధ్యకుడు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, బీసీ నాయకులు కాలా సాయిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి సత్యనారాయణ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి తదితర నాయకులు దుయ్యబట్టారు.ఆదివారం ఆలమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారంతా మాట్లాడారు. శనివారం స్థానిక వినాయక కన్వెన్షన్ లో వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి బాబు ష్యూరిటీ సభ పెట్టి అబద్ధాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూశారని విమర్శించారు. ఐదేళ్ల వైకాపా పాలనలో అరాచకం, అవినీతి తప్ప అభివృద్ధి లేదని అందుకే ప్రజలు ఆ పార్టీని గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో భూస్థాపితం చేశారని అన్నారు. రైతుల భూములను దోచేసేందుకు భూ భక్షక చట్టం తెచ్చిన ఘనత జగన్ కి, వైకాపాకి దక్కితే దాన్ని రద్దు చేసి పేద రైతులకు మేలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే కూల్చివేతలు, రంగుల మార్పులతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే, కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిస్తుందని అన్నారు. గత ఐదేళ్లలో కొత్తపేట నియోజకవర్గంలో జరిగిన అరాచక పాలన ఈ నియోజకవర్గ ప్రజలు మరొక 100 ఏళ్ళైనా మర్చిపోలేరన్నారు. మద్యం, ఇసుక అంశాలపై మాట్లాడే అర్హత జగ్గిరెడ్డికి లేదన్నారు. చీప్ లిక్కర్ అమ్మి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడి, అవినీతిలో మునిగితేలిన మీరు కూడా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. జగ్గిరెడ్డి స్వగ్రామం గోపాలపురంలో సుమారు రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత ఎమ్మెల్యే బండారుకు దక్కుతుందన్నారు. తొలి ఏడాదిలోనే రూ.150 కోట్ల నిధులను తెచ్చి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే బండారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని జగ్గిరెడ్డి ఇష్టం వచ్చినట్లు అసత్యాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాముడు లాంటి బండారుని విమర్శించే హక్కు జగ్గిరెడ్డికి లేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక వాడపల్లి, చింతలూరు ఆలయాలు అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో కళ్ళారా చూడాలని వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని అనేక ఆలయాలతో పాటు గోపాలపురంలోని ఆలయాలకు కూడా దేవాదాయ శాఖ నుంచి నిధులు తెప్పించిన ఘనత ఎమ్మెల్యే బండారు కు దక్కుతుందన్నారు. ఇలా ఉంటే చింతలూరు నూకాంబికా అమ్మవారికి ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గత ప్రభుత్వ హయాంలో ప్రజల నుంచి సేకరించిన వెండిని సైతం ఇంకా దేవస్థానానికి జమ చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో ఇసుక, మద్యం అమ్మకాల్లో వైసిపి నాయకులు అడ్డంగా దోచుకుని ప్రజల్ని పీడించారని విమర్శించారు. ఎమ్మెల్యే బండారుకి మద్యం అమ్మకాల్లో కమిషన్ వస్తుందని జగ్గిరెడ్డి చేసిన విమర్శని తీవ్రంగా దుయ్యబట్టారు. రావులపాలెంలో బార్ పెట్టి మద్యం అమ్మకాల్లో కమిషన్లు, ఇసుక దందాలు, భూదందాలు చేసి ప్రజల తిరస్కారానికి గురైన జగ్గిరెడ్డి భారీ ఓటమిని మర్చిపోలేక కడుపు మంటతో ఇష్టా రీతిన ఎమ్మెల్యే బండారుపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత వైకాపా పాలనలో ఇసుక లారీ రూ.40 వేల నుంచి రూ.50వేల వరకూ అమ్మిన చరిత్ర ఉందన్నారు. ఇప్పుడు అదే లారీ ఇసుక ఎనిమిది నుంచి పదివేల రూపాయలకు లభిస్తుందన్నారు. ఎవరిది దోపిడీ పాలన? ఎవరిది ప్రజాపాలన అనేది దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. గత ప్రభుత్వంలో కాలువల్లో గడ్డిపరక కూడా తియ్యని దుస్థితిని గుర్తు తెచ్చారు. ఇప్పుడు వెళ్ళి కాలువలను చూస్తే ఏ విధంగా పూడికతీతలు జరిగాయో జగ్గిరెడ్డికి అర్థమవుతుందన్నారు. తమ నాయకుడు బండారుని విమర్శిస్తే తాము ఊరుకునేది లేదన్నారు. మరోమారు వైకాపా నాయకులు అవాకులు చవాకులు పేలితే మరలా ప్రెస్ మీట్ పెట్టి గట్టిగా సమాధానం చెబుతామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 28-07-2025

# డాక్టర్ చల్లా ఆధ్వర్యంలో నంది అవార్డు గ్రహీత అబ్బులు కి ఘన సన్మానం



**ఆలమూరు, జూలై 27 (అఖండ భూమి న్యూస్):** జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ప్రతిభావంతుల ఎంపికలో ఆలమూరు మండలం కలవచర్ల గ్రామానికి చెందిన విఆర్వో,సీనియర్ గ్రాండ్ మాస్టర్ తాతపూడి అబ్బులు కి సినీ హీరో,మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ భానుచందర్ చేతులు మీదుగా అబ్బులు విజయవాడలో నంది అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత ను ఆలమూరు లోని డాక్టర్ చల్లా స్వగృహంలో మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం వారు తాతాపూడి అబ్బులు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ మన ఆలమూరు మండల వాసి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ విభాగాలలో అనేక రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన సీనియర్ గ్రాండ్ మాస్టర్ తాతపూడి అబ్బులు నంది అవార్డు గ్రహీత కావడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షుడు చల్లా నానాజీ, సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబు,జాయింట్ సెక్రటరీ శ్రీపతి వీర్రాజు,ట్రెజరర్ శిరిగినీడి పట్టాభి,ఆలమూరు ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం,డైరెక్టర్ వెంపల సత్తిబాబు,నాయకులు చల్లా భూషణం,చల్లా సుధీర్ కుమార్,చల్లా సత్తిబాబు,సామంతుల నాని,జవ్వాది పల్లయ్య,ఎలుగుబంటి వెంకన్న,టవర్,రాజు,రాజాని సుబ్రహ్మణ్యం,ప్రభ టైలర్,శెట్టి బాబి,లంకే వెంకటరెడ్డి,ఎరుకొండ గణేష్,కొపనాతి శ్రీను,నార్గని సెంథిల్ కుమార్,ఐ ప్రసాద్,చల్లా సుధీర్ యూత్ పైడికొండ పెదబాబి,ఆచంట నాగసాయి,కొండేపూడి దుర్గా ప్రసాద్,కొమ్మిశెట్టి పృథ్వీ,పందిరి సందీప్,షేక్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అమరావతి, పోలవరం పరుగులు పెడుతున్నాయి

కొత్తపేట ఎమ్మెల్యే బండారు.





**ఆలమూరు, జూలై 27 (అఖండ భూమి న్యూస్):** 14 నెలల క్రితం ఈ రాష్ట్రంలో ఏ పౌరుడినైనా మీ రాజధాని ఏది అని అడిగితే చెప్పలేని దుస్థితి ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి దేశంలోనే తలమానికంగా అభివృద్ధి చెందుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆదివారం ఆలమూరు మండలం సంధిపూడి లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ, వంగవీటి మోహన్ రంగా విగ్రహాలకు ఆయన నివాళులర్పించారు. స్థానిక రైతులు విద్యుత్ సమస్యలపై ట్రాన్స్ఫార్మర్ కొరకు అభ్యర్థించగా అప్పటికప్పుడే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ క్రమంలో పలువురిని కూటమిపాలనపై ఎమ్మెల్యే అభిప్రాయాలు తెలుపమని అడగగా వారంతా సంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి పాలనలో తమకు తల్లికి వందనం, పెరిగిన పెన్షన్, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ఇంకా ఈ ఏడాదిలో ఏమి మంచి జరిగిందో చెప్పాలని ఎమ్మెల్యే వారిని అడుగగా రహదారులు బాగుపడ్డాయని, గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యేకు గ్రామస్తులు తెలిపారు. కూటమిపాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ఒకపక్క సంక్షేమం మరొకపక్క అభివృద్ధి తో పాటు రాష్ట్రానికి గుండెకాయ లాంటి అమరావతి, పోలవరం నిర్మాణాలు పరుగులు పెడుతున్నాయని ఎమ్మెల్యే బండారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు








**బెల్లంపల్లి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల బెల్లంపల్లి మండలం కన్నాల ఆర్వీ గార్డెన్ లో ఆదివారం ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్,కలెక్టర్ కుమార్ దీపక్.డిఆర్డిఓ కిషన్..అధిక సంఖ్యలో హాజరైన నియోజకవర్గ వ్యాప్త మహిళలు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లాలో 500 స్కూల్ పైన మరమ్మతులు మహిళా సంఘం సభ్యులు పూర్తి చేశారు. గ్రామ పంచాయతీ బిల్డింగ్ లని 20,లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తాం. మంచిర్యాల జిల్లా కేంద్రంలో దసరా లోపు బిల్డింగ్ పూర్తి అవుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తేనే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని జిల్లాలో మహిళా సంఘాలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ మహిళల ఆశీర్వాదం వల్లే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లో గెలిచింది..మహిళల కాంగ్రెస్ రక్ష అన్నారు. 18 నెలలల్లో అనేక అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నేను,కాని కలెక్టర్ కాని మహిళల అభివృద్ధి కోసమే పని చేస్తున్నామన్నారు. ప్రతి మహిళా కోటీశ్వరురాలు కావాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామన్నారు. మహిళలు స్వేచ్ఛగా మాట్లాడాలి, ప్రతి తిపనిలో ముందుండాలన్నారు. శాంక్షన్ లేటర్ లు ఇస్తే గ్రామపంచాయతీల్లో మహిళా సంఘాలకు భవనాలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో 6000 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మీరు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండాలని కోరారు...

# అక్కన్నపేట లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాద్ ముబారక్ నూతన రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**(మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అక్కన్నపేట రైతు వేదికలో అకన్నపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కాటమయ్య కిట్లు మరియు స్టీల్ బ్యాంక్ సామాగ్రి ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హేమావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కామెంట్స్ : చాలాకాలంగా ఎదురుచుస్తున్న రేషన్ కార్డులను 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం అందిస్తుంది. అక్కన్నపేట మండలంలో ఇప్పటికే ఉన్న 2061రేషన్ కార్డులలో 4369 మందిని చేర్చడం జరిగింది. 1403 కొత్త కార్డులను మంజూరు చేయడం జరిగింది వీటిలో సభ్యులు 3032 మందిని ఉన్నారు. పాత పాత కార్డులో చేరిన వారు మరియు కొత్తగా మంజూరైన మొత్తం7401 మందికి ఒక్కొక్కరికి 6 కిలోలు చొప్పున రేషన్ అందిస్తాము. అక్కన్నపేట మండలానికి 519 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినం గత 10 ఏండ్లలో ఒక్క 2భక్ కూడా అక్కన్నపేట మండలంలో ప్రభుత్వంఇవ్వలేదు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులలో 200 కోట్ల ట్రిప్పులలో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలు 6800 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణాలు చేశారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆపలేదు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం ఇచ్చినం, మహిళా సంఘాలకు సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు, బస్సులు, మహిళా శక్తి క్యాంటీన్లు, వడ్డీ లేని రుణాలు అందించాము. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ముఖ్యమంత్రి మహిళా సంఘాలకు మహిళలందరిని కోటీశ్వరులను చేస్తున్నాము. మహిళలు తీసుకునే వడ్డీలేని రుణాలకు ప్రభుత్వం వడ్డీ కడుతుంది. ఆరోగ్య ఇబ్బందులుంటే హైదరాబాద్ లో ఒక మనిషిని ఏర్పాటుచేసి వైద్య సేవలు అందిస్తున్నాం. ప్రైవేట్ హాస్పిటల్ ల్లలో చేయించుకున్న వైద్య బిల్లులకు మండలంలో 1 కోటి 56 లక్షల రూపాయల విలువైన 443 %జవీ=ఖీ% చెక్కులు అందిస్తున్నాము. ప్లాస్టిక్ వలన క్యాన్సర్ వ్యాధి వస్తుంది. ప్రజల ఆరోగ్యం బాగుండాలనే ఉద్యేశంతో స్టీల్ బ్యాంక్ లు ఇస్తున్నాము. 12 సంఘాలకు ఈరోజు స్టీల్ బ్యాంకులను ఇస్తున్నాము. మిగతా 24 గ్రూపులకు మరో వారంలో స్టీల్ బ్యాంకులు అందిస్తాము. స్టీల్ సామాన్లు వాడండి క్యాన్సర్ లాంటి రోగాల వారిని ప్రజలను రక్షించాల్సిన బాధ్యత మహిళా సంఘాలదే. రేగొండ, గోవర్ధనగిరి నీ హుస్నాబాద్ లోకి మార్చడానికి సి సి ఎల్ ఏ,లో ప్రయత్నిస్తున్నాను. ప్రతీ ఇంట్లో తులసి, జమ, మునగ, నిమ్మ, కరివేపా మొక్కలను పెట్టుకోవాలి. ప్రజలకు ఆరోగ్యాన్ని పంచె నాటుకోళ్లను పెంచుకోండి. వాటికీ మార్కెటింగ్ కల్పించే భాధ్యత నాది. జిల్లా కలెక్టర్ కే. హైమవతి కామెంట్స్: పేద ప్రజలు చాలా కాలంగాఎదురు చూస్తున్న సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇళ్లతో తీరుతుంది. మళ్ళీ మళ్ళీ ఇలాంటి అవకాశం రాదు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలి. మండలానికి 1403 రేషన్ కార్డులు మంజూరైనాయి. పాత కార్డులలో 3032 పేర్లు కొత్తగా చేరాయి. మొత్తం 7401 మందికి కొత్తగా రేషన్ సరఫరా చేస్తాము. వడ్డీలేని రుణాలు, కాటమయ్య రక్షణ కిట్లు, స్టీల్ బ్యాంక్ ను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి.

## భారీ వర్షా ల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గర కు వెళ్ళరాదని అదనపు కలెక్టర్ నగేష్





**(మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** భారీ వర్షా ల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గర కు వెళ్ళరాదని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. ం హవేలీగాన్ పూర్ మండలం దూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగి పొర్లుతుంది..రెవిన్యూ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు వరద ఉధృతి ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు వరదల వలన ప్రజలు చెరువులు దగ్గరకు వెళ్ళరాదని వరద పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చూడాలన్నారు. ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు.

## మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి





**(పటాన్చెరు ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ గాజుల బాబు చౌరస్తా మెయిన్ షాపింగ్ సెంటర్లో అబ్దుల్ కలాం గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ గని, రేహాన్ ఖాన్, మునీర్, సయ్యద్ ఇర్ఫాన్, శ్రీనివాస్, మల్లేష్, అష్రాఫ్, సల్మాన్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) వద్ద జాతీయ రహదారి పక్కన వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలను నాటారు





**(మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ కె హేమావతి తో కలిసి హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) వద్ద జాతీయ రహదారి పక్కన వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మొక్కలను నాటి వాటిని సంరక్షించే గొప్ప కార్యక్రమం వనమహోత్సవం కార్యక్రమం అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు అధికంగా దోహధం చేస్తాయని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని వారి తల్లి పేరు మీద మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు.

## మృతురాలి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఆలేరు జూలై 27 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ మాదిగ మాతృమూర్తి ఎల్లమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చరవాణిలో పరామర్శించారని ఎమెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోడ యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ, అధికార ప్రతినిధి పనుమటి సతీష్ మాదిగ, సీనియర్ నాయకులు గజ్జెల్లి కృష్ణ మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు యాదగిరి, బాలేంల రాజు, దప్పు మల్లేష్, బాలేంల నరేందర్, మహేందర్ మాదిగ, బొడ పాండు, పనుమటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో చంద్రబాబు కి సాటిలేరు..!



**ఉదయగిరి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేర కు ఉదయగిరి పంచాయితీ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ప్రజల అభిప్రాయాల్ని అడిగి తెలుసుకోగా వారు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే మరిన్ని పథకాలు అందుతాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ సందాని పాల్గొన్నార్ను ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

## ప్రజా సమస్యల పరిష్కార దిశగా సుపరిపాలనలో తొలి అడుగు..!

ఏడాది పాలన అభివృద్ధిని వివరిస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు నడిచిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**కలిగిరి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం దిశగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం కలిగిరి మండలం పెద్ద కొండూరు గ్రామంలో శనివారం జరిగింది. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి, సుపరిపాలనలో తొలి అడుగు, కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అని అడుగుతూ, ముందుకు నడిచారు. గ్రామంలోని మౌలిక వసతులు, వ్యక్తిగత సమస్యలు, కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. తల్లికి వందనం అందిన విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ప్రభుత్వం తీరు ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులకు నూతన విద్యా విధానంపై తెలియజేయాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, పీవీ నాయుడు, బొల్లినేని వెంకట రామారావు,మండల అధికారులు, క్లస్టర్ ,యూనిట్, ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ లో, మండలం మరియు గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు మంత్రి ప్రోత్సాహకాలు



**నెల్లూరు జూలై 27 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి మరోసారి యువత పట్ల తన మక్కువను చాటుకున్నారు. ఈ ఏడాది నుంచి ఐఐటీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు తన సొంత డబ్బును ప్రోత్సాహకంగా అందించి వారి కృషి, పట్టుదలను గుర్తించాలని మరింత మంది విద్యార్థులు మంచి చదువులు చదివేలా స్ఫూర్తిని కలిగించాలని భావించారు. అంధులో భాగంగా దేశంలో ఏ ఐఐటీలో అయినా సీటు సాధించిన విద్యార్థులకు తన సొంత నిధులను ప్రోత్సాహకంగా అందిస్థానని ప్రకటించారు. ప్రతి ఒక్కరికి ఈ అవకాశం కల్పిస్తారు. ఎస్టీ విద్యార్థులకు 1,00,000, ఎస్సీ లకు 75,000, బీసీ లకు 50,000, ఓసి విద్యార్థులకు 25,000 రూపాయలు తన సొంత డబ్బునుంచి ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి కన్నవారికి దేశానికి మంచి పేరు తేవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని తన వంతుగా ఈ కార్యక్రమం చేపట్టానని అన్నారు. యువత ప్రత్యేకించి విద్యార్థులు తమ సమస్యలు తెలియచేస్తే వెనువెంటనే అది పరిష్కారం అయ్యేదాకా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను పర్యవేక్షిస్తారు. అది ఎటువంటి తీవ్ర సమస్య అయినా సమసిపోవలసిందే. అంత శ్రద్ధ పెట్టడంవల్లే.. నిరంతరం పర్యవేక్షించడం వల్లే ప్రస్తుతం ఐఐఐటి సమస్యల నుంచి బయట పడడమే కాదు అద్భుతంగా పనిచేస్తుంది. ఈ సంవత్సరం అందులో చేరడానికి విద్యార్థులు భారీ సంఖ్యలో ఆసక్తి చూపారు.

## అందరికి తెలియజేయునది ఏమనగా




**(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** రేపు సోమవారం రోజున వికలాంగుల పింఛన్ 6016/–లి, 4016/– వితంతు, ఒంటరి మహిళ, గీత, నేత కార్మికులకు పింఛన్లను పెంచాలని, ప్రభుత్వం పై డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా %ూ ా =% (గార్డెన్) ఫంక్షన్ హాల్లో జరగబోయే సమావేశంకు మందకృష్ణ మాదిగ అన్నగారు హాజరై ప్రసంగిస్తరు కావున గ్రామంలోని వికలాంగుల, వృదులు, వితంతువులు, గీత కార్మికుల సమావేశనికి హాజరై విజయవంతం చేద్దామని కోరుతూ....

## బిపేట్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్షల శిబిరం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట వాసవి క్లబ్ ఆవరణలో "ఉచిత నేత్ర పరీక్ష శిబిరము ఆదివారం నిర్వహించారు. సిద్దిపేట చెందిన కృష్ణ సాయి ఐ హాస్పిటల్ , సెంటర్ ఫర్ సైట్ ఆధ్వర్యంలో బిబిపేట గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీ బచ్చు కృష్ణమూర్తి , డాక్టర్ శ్రీ పెద్ది శ్రీపతి గారి ఆధ్వర్యంలో 162 మందికి కంటి పరీక్షలు జరిపి 35 మంది శస్త్ర చికిత్సకు అవసరమని తెలిపినారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఉచితముగా సిద్దిపేట లో గల కృష్ణ సాయి హాస్పిటల్ నందు చేయుదురు, ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ సైట్ నిర్వాహకులు హరీష్ , వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం, కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం, మాజీ డిప్యూటీ గవర్నర్ విశ్వ ప్రసాద్, అంతర్జాతీయ కోఆర్డినేటర్ భాశెట్టి నాగేశ్వర్, నిలభైరయ్య, గాంధారి సిద్ధరాములు, పెద్ది నాగేశ్వర్, హరి ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా ఆటో జేఏసీ అధ్యక్షునిగా ఉమర్ ఖాన్

- ఆటో జేఏసీ యూనియన్ బలోపేతం కోసమే నియామకం ..

- రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డిలో ఆటో జేఏసీ యూనియన్ బలోపేతం చేసేందుకు జిల్లా కమిటీని మార్చడం జరుగుతుందని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలానికి చెందిన ఉమర్ ఖాన్ ను తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ నుండి కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ ఆదేశాలు జారీ చేశారని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం నిర్వహించిన సమావేశంలో సమావేశంలో ఇట్టి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే కామారెడ్డి జిల్లాకు పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తాం అన్నారు. కామారెడ్డి జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా పూర్తి కమిటీల నిర్మాణాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు ఆటో డ్రైవర్లను సిద్ధం చేయాలని, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కట్టుబడి ఉండాలని నియామక ఉత్తర్వులో నాయకులు ఉమర్ ఖాన్ ను ఆదేశించినట్లు సాయిలు తెలిపారు.

## గౌరవ అధ్యక్షులుగా కిగం రమణ, ప్రెసిడెంట్ గాతిరుమల రాజు మురళి రాజు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 27 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని బాలాజీ నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కెంగం రమణ, కాలనీ ప్రెసెంట్ గా తిరుమలరాజు మురళి రాజు, సెక్రెటరీగారఘుపాత్రుని వెంకటేశ్వరరావు, ట్రెజరర్ గా డి వెంకటకృష్ణారెడ్డి ఏకగ్రీవంగాఎన్నుకోబడ్డారు, బాలాజీ నగర్ నూతన కార్యవర్గం అందరూ ఆదివారం స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కాలనీలో సమస్యలను నూతన కమిటీని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భావారం ఫిల్టర్ వాటర్ బాలాజీ నగర్ కాలనీకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలో పార్క్ లో జిమ్ము ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కింగం రామకృష్ణ, బంక్ బాబు కొత్త ప్రభాకర్ , సుబ్బరాజు, ఎం శివన్నారాయణ. శ్రీధర్, బుర్రి వెంకటరమణ, జామి వెంకట్రావు, వీ నమశ్శివాయ బాలాజీ నగర్ కాలనీ వాసులందరూ పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమానికి సిపిఎం శ్రీకారం



**కాట్రేనికోన జూలై 27 (అఖండ భూమి న్యూస్):** ప్రజల సంపదను ఆధానిలకు దోచిపెట్టందుకు ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్ల ను తిప్పికొట్టాలని సిపిఎం పార్టీ పిలుపునిచ్చింది. దొ%శీ% తుకుర్రు లో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ప్రచార ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రచారంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి విత్తనాల రాంబాబు పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ ను సెల్ ఫోన్ పద్ధతిలో ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జి చేయించుకోవాల్సి ఉంటుందని, ఇప్పటివరకు ఇంటికి వచ్చి రీడింగ్ తీసే పద్ధతి ఉండదని, బిల్లు ఉండదని దీని ద్వారా ప్రజల సొమ్ము దోపిడీ చేయడమే ఈ విధానం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. డిమాండ్ ను బట్టి పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు, చలికాలం ఒకరేటు, వేసవికాలం మరొక రేటు, ఎప్పుడు పడితే అప్పుడు రేట్లు పెంచే అవకాశం ఉంటుందన్నారు. గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగిస్తే, వ్యతిరేకించిన తెలుగుదేశం నేడు అదే స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారాలను మోపుతుందన్నారు. స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని చెప్పిన తెలుగుదేశం నేతలు నేడు మీటర్లు బిగించాలని ఆదేశం ఇవ్వడం ప్రజలను వంచన చేయడమేనన్నారు. ప్రజలంతా స్మార్ట్ మీటర్లను అడ్డుకుందామని వివరించారు. స్మార్ట్ మీటర్లు ను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, వెంకటలక్ష్మి, కనకదుర్గ, పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధి , సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**వెంకటగిరి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు రాపూరు మండలంలోని పెనుబర్తి గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఉప అధ్యక్షులు సయ్యద్ ఖాజా మొహమ్మద్దీన్ , గ్రామ అధ్యక్షుడు పెంచల స్వామి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు... కూటమి ప్రభుత్వం లో సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ యువతకు ఉద్యోగాలు హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం రానున్న రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది తెలిపారు.... ఈ కార్యక్రమంలో రత్నం యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ముద్రగడ ఆరోగ్యం కోసం నూకాలమ్మ తల్లి కి వైసీపీ నేతలు పూజలు



శంఖవరం: జూలై 27 (అఖండ భూమి న్యూస్): మాజీ మంత్రి వైసీపీ పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడి సంపూర్ణ ఆరోగ్యం తో తిరిగిరావాలని మండలం లో ఉత్తరకంచి గ్రామం లో వైసీపీ నాయుకులు గ్రామ దేవత నూకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించచారు. ముద్రగడ పద్మనాభం నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయుకులు గొల్లపల్లి దొరబాబు, కందా మాణిక్యం, బొడ్డు చిన్నా, చెలపరెడ్డి చక్రయ్య, సింహాద్రి, పూజారి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత



రూ.53వేలు ఆర్థిక సహాయం.

**వేపాడ/ లక్కవరపుకోట జూలై 27 (అఖండ భూమి న్యూస్):** లక్కవరపుకోట మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన తూర్పాటి లోకేష్(30) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. లక్కవరపుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006లో లోకేష్ తో కలిసి చదువుకున్న 10వ తరగతికి చెందిన విద్యార్థులు తన స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని సదుద్దేశంతో . స్నేహితులంతా కలిసి రూ. 53వేల500లు వారి స్నేహితుడి భార్య టి.ఉమాకి అందజేశారు.ఆ నిధులను స్నేహితుని పిల్లల మానస,తేజ చిన్నారుల చదువులకు వినియోగించుకోవాలని,తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పిల్లలు వికలాంగులు మరియు వృద్ధులు సంక్షేమపై కమిటీ సభ్యురాలిగా ఎన్నికైన ఎమ్మెల్యే సత్యప్రభ



**ప్రత్తిపాడు జూలై 27 (అఖండ భూమి న్యూస్):** మహిళలు, పిల్లలు వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమంపై కమిటీ సభ్యురాలిగా శాసనసభ్యురాలు వరపుల సత్య ప్రభ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమంపై కమిటీ లో స్థానం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు పిల్లలు, వృద్ధులు వికలాంగులు మహిళల సంక్షేమం మరియు వారి అభివృద్ధి కోసం వారి హక్కుల కోసం, వారి సంరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి,5 గురు పేకాటరాయుళ్ళు అరెస్ట్



**ఆలమూరు, జూలై 27 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం ఆలమూరు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు మండల కేంద్రం ఆలమూరు సంతమార్కెట్ లోని రావి చెట్టుకింద పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్సై జి నరేష్ ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 5 గురు పేకాటరాయుళ్ళను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 13,310లు నగదును స్వాధీనం చేసుకున్నామని,వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడితే శిక్షలు తప్పవని ఎస్సై నరేష్ హెచ్చరించారు.

## చంద్రబాబూ.. 50ఏళ్లకే పింఛన్ అన్నావు ఎక్కడా..



డిసిసిబి మాజీ చైర్మన్ వి.వి. చినరాము నాయుడు.





**వేపాడ జూలై 27 (అఖండ భూమి న్యూస్):** నాడు ఎన్నికల్లో 50ఏళ్లకే పింఛన్ అన్నావు. పింఛన్ తో పాటు అనేక హామీలను ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తరువాత హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం ఎంతవరకు సమంజసం బాబు గారు చెప్పండి అంటూ డిసిసిబి మాజీ చైర్మన్ వెచలపు వెంకట చినరామనాయుడు,దుయ్యబట్టారు. మండలంలోని వీలుపర్తి, వావిలపాడు, నల్లబిల్లి, చినగుడిపాల, నీలకంఠ రాజపురం గ్రామాలలో ఆదివారం బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ అంటూ ఇంటింటి ప్రచారం కార్యక్రమం వైస్సార్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రెటరీ,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, మండల పార్టీ అధ్యక్షులు ముమ్ము లూరి జగన్నాథం,మాజీ ఏఎంసి చైర్మన్ మూకల కస్తూరిలతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేయని జగనన్న పథకాలను ప్రజలకు వివరించారు. నాడు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో ప్రజలకి నష్టాన్ని వివరించారు. ఆడబిడ్డ నిధి,అన్నదాత సుఖీభవ,నిరుద్యోగ భృతి,దీపం, ఉచితబస్సు ఎస్సీ,ఎస్టీ, బీసీలకు 50ఏళ్లకే పింఛన్ వంటి హామీలు ఏడాది పూర్తయిన అమలు చేయకపోవడం వలన పేద ప్రజలు ఆర్థికంగా నష్టపోయారని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. జగనన్నతో పాటు మేమందరం మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకట రావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు,మండల జేసీఎస్ కన్వీనర్ భోజంకి శ్రీను,ఎంపిటిసి సభ్యులు ఆకుల సత్తిబాబు, వీలుపర్తి మాజీ సర్పంచ్ గోకేడ సత్యం నాయుడు,మాజీ ఉపసర్పంచ్ రావాడ వెంకటరావు,చిన గుడిపాల సర్పంచ్ భాజంకి రామానాయుడు,నీరుజోగి శ్రీను, పచ్చికూర అప్పలనాయుడు, గండి శ్రీరామ్మూర్తి, బీలసతీష్, బాదిరెడ్డి శంకర్రావు, నాగిరెడ్డిచిరంజీవి, ఈర్లిసన్యాసినాయుడు,వేచలపు ఈశ్వరరావు,కండిపల్లి పెదనాయుడు,సిహెచ్.రమణ, వేచలపు రామూర్తి నాయుడు, జి బాలకృష్ణ,వి.టీ.పి.నాయుడు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తంటికొండ దేవస్థాన కమిటీని నియమించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

దేవస్థాన చైర్మన్ గా బద్దిరెడ్డి అచ్చన్న దొర నియామకం

కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 27 (అఖండ భూమి న్యూస్):** సుప్రసిద్ధ, ప్రఖ్యాత చరిత్ర కలిగిన తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి కమిటీ సభ్యులను నియమించిన జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ. 11 మంది సభ్యులతో కూడిన కమిటీని కులాల వారిగా ప్రాంతాలవారీగా సమతుల్యంగా నియమించిన ఎమ్మెల్యే నెహ్రూ. ఎంతో ప్రఖ్యాతిగాంచిన తంటికొండ దేవస్థానానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బద్దిరెడ్డి అచ్చన్నదొర ను చైర్మన్ గా నియమించడం జరిగింది. ఆదివారం ఉదయం తంటికొండ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద కొబ్బరికాయలు కొట్టి, బద్దిరెడ్డి అచ్చన్న దొర ఆధ్వర్యంలో 30 కార్లతో , 20 బైకులతో భారీగా ర్యాలీ నిర్వహించి జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్దకు చేరుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూనుమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తండి కొండ దేవస్థానం ఆలయ కమిటీలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ సభ్యులకు స్థానం కల్పించడం జరిగింది. నూతనంగా నియమించబడిన దేవస్థాన కమిటీకి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ శుభాకాంక్షలు అందించారు. బద్దిరెడ్డి అచ్చన్న దొర (కాపు) జనసేన నుండి సుంకర వీరమణి (కాపు) బిజెపి తరఫున ఏగి దుర్గాదేవి (బిసి- గవర), నాగులపాటి అరుణ కుమారి (బ్రాహ్మణ)చింతల నాగేశ్వరరావు( కాపు), బొట్టా రామకృష్ణ(ఎస్సీ-మాదిగ) ,పసుమర్తి సత్య కళ(ఆర్యవైశ్య),సప్పిడి పెంటరాజు ( బీసీ- శెట్టిబలిజ),మల్ల అమ్మాజీ(బీసీ గవర),వల్లూరి ప్రసాద్ (బీసీ-నాయి బ్రాహ్మణ), మడకం పద్మ (ఎస్టి -కోయ దొర), ఎక్స్ అఫీషియల్ నెంబర్ దేవస్థాన పురోహితులు పెద్దింటి దత్త ను నియమించడం జరిగింది. కమిటీ సభ్యులందరూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో దేవస్థాన ప్రతిష్ట మసక బారిందని, సమిష్టి కృషితో, దైవ భావంతో శ్రీ వెంకటేశ్వర స్వామికి సేవలందిస్తూ, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ స్వామివారు మహిమలను ఊరూరా, ఇంటింట విస్తరింప చేయాలని కమిటీ సభ్యులకు తెలిపారు. జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ తంటికొండ దేవస్థానమంటే మా కుటుంబానికి ప్రత్యేక అనుబంధమని కమిటీ సభ్యులందరూ ఎంతో బాధ్యతగా గుడికి వచ్చిన భక్తులందరికీ సకల సదుపాయాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తంటికొండ టిడిపి నాయకులు, కూటమి నాయకులు, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నియోజవర్గ స్థాయి మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరు దేవాదాయ శాఖ భూముల్లో ఇసుక దొంగలు



రాత్రికి రాత్రే అక్రమ త్రవ్వకాలు

దేవాదాయ శాఖ అధికారులు అండదండలు ఉన్నాయా...?

ఇసుక మట్టి మాఫియాకు..?



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 27 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని నత్తల వారి పాలెంలో శివారులోని శ్రీ రాజ్య లక్ష్మి సమేత నరసింహ స్వామీ దేవాదాయ శాఖ 481/10 సర్వే నెంబర్ లో గల భూముల్లోజిరాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమ ఇసుక మట్టి మాఫియా త్రవ్వకాలు నిర్వహిస్తున్నారు ఈ అక్రమ ఇసుక మాఫియాకు అల్లూరు దేవాదాయ శాఖ అధికారులు అండదండలు పుష్కలంగానే ఉన్నాయని ముడుపులు బాగానే మొట్ట చెబుతున్నారని పలువురు తీవ్రంగా ఆరోపిస్తూ దేవుడి దయ శాఖ అధికారులు తీరిపై మండిపడుతున్నారు తెలుగు దేశం పార్టీ పేరు చెప్పుకొంటూ ఓ చోటా నాయుడు జేబులు నింపుకుంటన్నడు అని పలువురుజి ఆవేదన చెందుతున్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు కీటకాలు తెరిచి దోచుకున్నారు ఇప్పుడు అధికార పార్టీ పేరుతో నాయకులు కొందరు ఏకంగా తలుపులు తెరిచే దోచుకున్నారు అని గ్రామ ప్రజలు చెవులు కోరుకోంటున్నరు ఇంతా జరుగుతున్నా దేవాదాయ శాఖ అధికారులు మామూళ్లు మత్తులో నిద్రపోతున్నారా అని కొందరు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు దొంగలు దొంగలు కలిసి ఊళ్ళు పంచుకొన్నారు అన్న చందంగా తయారయింది ట్రాక్టర్ మట్టిని 2 వేలు రూపాయ లు నుండి 2 వేలు అయిదు వందలు రూపాయలు పై చిలిక అమ్ముకొని సోమ్మచెసుకోన్నారు అని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు లక్ష్మి నరసింహ స్వామీ కే శఠగోపమా దేవాదాయ శాఖ భూమి 481/10 సర్వే నెంబర్ లో గల భూమిలో అక్రమ త్రవ్వకాలు నిర్వహించిన ఏనాయకుడు అయినా అధికారి అయినా ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోని తిరిగి దేవాదాయ భూముల్లో ఇసుక మట్టిని రికవరీ చేయాలని గ్రామ ప్రజలు పలువురు కోరుతున్నారుజి

## చంద్రబాబుతోనే ఉత్తరాంధ్ర నాయకులకు గౌరవం సాధ్యం

తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి , జి సి సి మాజీ చైర్మన్ "యం వి వి ప్రసాద్ "

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 27 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరాంధ్ర అభివృద్ధికి సంక్షేమానికే కాకుండా అక్కడ నాయకులకు గౌరవం కల్పించడంలోనూ తెలుగుదేశం పార్టీనే ముందుంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి , జి సి సి మాజీ చైర్మన్ యం వి వి ప్రసాద్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉత్తరాంధ్రకు మంచి రోజులు మళ్లీ వచ్చాయని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రత్యేకంగా అశోక్ గజపతిరాజు కు గోవా గవర్నర్ పదవిని రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానయాన మంత్రిగా ఎంపిక చేయడం, సామాన్య కుటుంబానికి చెందిన కలిశెట్టి అప్పలనాయుడు ఎంపీగా అవకాశం ఇవ్వడం వంటి ఘనతలు టీడీపీకి మాత్రమే చెల్లుతాయన్నారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు ఉత్తరాంధ్రలో విద్యా సంస్థలు, ఆలయాల అభివృద్ధికి వేల ఎకరాల భూములను దానంగా ఇచ్చారని గుర్తు చేస్తూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయనను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. గతంలో నారా లోకేష్ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేసినా, జగన్ ప్రభుత్వం వాటిని తొలగించిందని తెలిపారు. కానీ నేడు చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు రావడం, ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ లాంటి ప్రాజెక్టులు ఉత్తరాంధ్రలో నెలకొనడం గర్వకారణమన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు , నారా లోకేష్ , పవన్ కళ్యాణ్ నాయకత్వం వల్లే సాధ్యమైందని, ఉత్తరాంధ్ర ప్రజలపై వారు చూపుతున్న ఆదరణ, అభిమానానికి ఇది నిదర్శనమని యం వి వి ప్రసాద్ స్పష్టం చేశారు. దీంతో గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఘన విజయం సాధించి పెట్టిన ఉత్తరాంధ్ర ప్రధానికం రాబోయే ఎన్నికల్లో కూడా అదే ఆదరణ చూపించి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన కోరారు.



## వేపాడ ఎంపీడీఓ గా రవికుమార్..



**వేపాడ జూలై 27 (అఖండ భూమి న్యూస్):** వేపాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇన్చార్జిగా పూర్తి అదనపు బాధ్యతలను విధిస్తూ(ఎఫ్ ఏ సి)గా రవికుమార్ ను నియమిస్తూ జిల్లా పరిషత్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆదివారం ఆయన తెలిపారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.సూర్యనారాయణ ప్రమోషన్ గా ఎంపీడీఓ పదవి రావడంతో జిల్లాలో ఇలాంటి మరో ఆరుగురు ఎంపీడీఓలని సామర్లకోటలో నెలరోజుల పాటు జరిగే తర్ఫీదునిచ్చే(ట్రైనింగ్ ప్రోగ్రాం) సమావేశానికి పంపించడంతో ఈయనకు ఇన్చార్జిగా ఎంపీడీఓ బాధ్యతలు అప్పజెప్పినట్లు చెప్పారు. కాగా ఇక్కడ డిప్యూటీ ఎంపీడీఓగా ఉన్న రవికుమార్ ఇన్చార్జిగా నెల రోజులు విధులు నిర్వహిస్తారన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఆదోని మండలంలోని మండగిరి గ్రామపంచాయతీ పరిధిలోని అమరావతి ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర



**జూలై 27 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎక్స్ ఎంపీపీ మురళి, యూనిట్ ఇన్చార్జ్ రామకృష్ణ భూతి ఇంచార్జ్ బాబురావు, సాదిక్ వల్లి లక్ష్మీనారాయణ చిరంజీవి నాగరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు

## జాగా చలనచిత్రం షూటింగ్ ప్రారంభం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలంలో గల డి ఎర్రవరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ నల్లగొండ అమ్మవారి దేవాలయం వద్ద ఆదివారం అంగరంగ వైభవంగా జాగా అను పేరుతో నూతన చలనచిత్రం షూటింగ్ ప్రారంభించడం జరిగింది . ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారు పట్టాలపై చిత్రీకరించడం జరిగింది . ఈ సందర్భంగా ప్రధాన పాత్రధారులు తిమ్మారెడ్డి వెంకటేశ్వర్లు సాయి గణేష్ పై మొదటి షార్ట్ షూటింగ్ ప్రారంభించడం జరిగింది చంద్ర వర్షిని మూవీస్ బ్యానర్ పై జాగాను టైటిల్ పై ఈ చిత్రం ప్రారంభించడం జరిగిందని అన్నారు డైరెక్టర్గా వైయస్ రెడ్డి బుజ్జి డి ఓ పి గా రాజు కేసన్న కథానాయకుడు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు బుజ్జి సాయి గణేష్ లవ కుమార్ వెంకట పవన్ కుమార్ నాగార్జున మరియు చిత్ర బృందం పాల్గొన్నారు

## తమ సరదాల కోసం రైతులను ఇబ్బంది పెట్టొద్దు....



**ఆలేరు జులై 27.(అఖండ భూమి న్యూస్):** అనేకమంది మద్యం సేవించి, మద్యం సీసాలను ఎక్కడపడితే అక్కడ, మరికొంతమంది రైతుల పొలాలలో పగలగొట్టడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పలు స్వచ్ఛంద సంఘాల నేతలు చెప్పారు. తమ సొంత డబ్బుతో మద్యం సేవించడం తప్పు కాదు కానీ రైతులను ఇబ్బంది పెట్టడం మాత్రం మహా పాపం అని అన్నారు. రైతుల కష్టార్జితమే మనము, మన కుటుంబ సభ్యులం చేసే భోజనం అని అన్నారు. మద్యం ప్రియులు పగులగొట్టి, విసిరేసే మద్యం పెంకులు రైతులు పొలం దున్నేటప్పుడు, పొలంలో తిరిగేటప్పుడు వారి కాళ్లలో, వ్యవసాయం కోసం వినియోగించే కాడెడ్లకు కుచ్చుకొని ఎంత బాధ అనుభవిస్తారో ఆలోచించాలని సూచిస్తున్నారు.....

## దోమకొండ గ్రామ అభివృద్ధి ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూలై 27 (అఖండ భూమి న్యూస్) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గడికోట గ్రామ అభివృద్ధి అప్పులో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. దోమకొండలో ఉన్న వృద్ధులకు సుమారు 100 మందికి పైగా వృద్ధులు, షుగర్, బిపి ఇతర రోగాల బారిన పాడిన రోగులకు శిబిరం నిర్వహించి వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు ట్రస్ట్ ప్రతినిధి బాబ్జి, నేతుల గణేష్ యాదవ్, మద్ద నవీన్, కల్పన, వెంకటలక్ష్మిలు పాల్గొన్నారు.

## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అక్కన్నపేట లో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలను నాటారు





**(సిద్దిపేట ప్రతినిధి అఖండ భూమి న్యూస్ జూలై 27) :** రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అక్కన్నపేట లో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలను నాటారు.ప్రభాకర్ అక్కన్నపేట లో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమం గొప్ప కార్యక్రమమని పర్యావరణ పరిరక్షణకు చెట్లు అధికంగా దోహధం చేస్తాయని విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో వారి తల్లి పేరు మీద మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు.

## సంగారెడ్డి ఆన్లైన్ గేమ్ ఆడవద్దు

**(సంగారెడ్డి ప్రతినిధి అఖండ భూమి న్యూస్ జూలై 27 ) :** ఆన్లైన్ గేమ్స్ ఆడవద్దని ఎస్పీ పరతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఆన్లైన్ గేమ్స్ ఆడితే డబ్బులు రావని పేర్కొన్నారు ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు పెట్టి ఆన్లైన్ గేమ్స్ ఆడవద్దని సమాచారం ఇచ్చారు క్రెడిట్ కార్డు వివరాలు ఎవరికీ ఇవ్వద్దని చెప్పారు ఎవరైనా మోసానికి గురైతే వెంటనే పోలీసులు సంప్రదించాలని సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కల్లూరి...



**రాజపేట జులై 27.(అఖండ భూమి న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని సాక్షి పాత్ర మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు గందేటి పాల్ రెడ్డి లుదియాల చిన్న కుమారుడు జీవన్ రెడ్డి వివాహం దీపికా రెడ్డి తో ఆదివారం నాడు జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## వర్షాల కోసం ఘనంగా వరద పాశం

మెండోరా లో వర్షాల కోసం సాంప్రదాయ పద్ధతిలో కప్పతల్లి పూజల ముగింపు, వరద పాశం సమర్పణ





**బాల్కొండ నియోజకవర్గం అఖండ భూమి , భీంగల్ మండల్ న్యూస్ (27 జూలై ) :** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల్ మెండోరా గ్రామంలో వర్షాలు కురవాలని గత ఐదు రోజులుగా కప్పతల్లి పూజలు చేస్తున్న మెండోరా గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ముగింపు సందర్భంగా వరద పాశం సమర్పణ, దేవతలకు జలాభిషేకం వంటి కార్యక్రమాలను చేపట్టారు. తొలి రోజు నుంచి గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు కప్పతల్లులను తీసుకెళ్లి జలాభిషేకం చేయించి భక్తులు సమర్పించిన బియ్యాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సేకరించారు. భక్తులు సమర్పించిన బియ్యంతో నైవేద్యం కొరకు భారీ పాత్రలో పాయసం (పాశం) తయారు చేశారు. తయారుచేసిన పాషాన్ని వరద పాశం పేరుతో గంగమ్మ తల్లికి సమర్పించారు. ఐదు రోజుల క్రితం తడపాకల గోదావరి నుంచి ప్రత్యేకంగా గోదావరి జలాలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తీసుకువచ్చారు. అనంతరం కప్పలకు కళ్యాణం చేసి ఐదు రోజులు ప్రార్థనలు నిర్వహించి గ్రామదేవతలకు జలాభిషేకం చేశారు. ఆదివారం ముగింపు సందర్భంగా భక్తులు సమర్పించిన బియ్యంతో పాశం తయారుచేసి గ్రామ పెద్ద చెరువు మధ్యలో ఉన్న పాశం బండపై పాత్రను బోర్లించి గంగమ్మ తల్లికి వరద పాష సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలతో గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని సకల దేవతల ఆశీస్సులతో సిరి సంపదలు విరాజిల్లాలని గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గౌరు రాజన్న ఉపాధ్యక్షులు సాయిబాబా కోశాధికారి గాజరి గంగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కుంట గంగారెడ్డి ,వేణు, రవి, మితిష్, హోటల్ రవి, ధర్సింగ్, బాలన్న, గంగం, అశోక్, చాకలి గంగాధర్, నూకల నర్సన్న, సర్పచ్, రాజేందర్, జలంధర్, మహేష్, దత్తు, ముతేన్న, సత్యం పంతులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ సంరక్షణే, బహుజనుల పంతం...







"బహుజన అలయ్ బలయ్" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూలై 27 (అఖండ భూమి న్యూస్) :** భారత రాజ్యాంగ సంరక్షణ ప్రతి బహుజనుడి పంతం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో కళాభారతి లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో. షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న బిజెపి అహంకారాన్ని రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా అడ్డుకున్నాం అని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్ని తీసుకు రావాలనుకుంటున్న కలలు కలలుగానే మిగిలిపోతాయి అని గుర్తు చేశారు. కంచె ఐలయ్య లాంటి మేధావులు ఈరోజు బయటకు వచ్చి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నారు. చాలామంది కోరుకుంటున్నారు. దేశంలోనే మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో నే 42% రిజర్వేషన్ అమలు మొదలు పెడుతున్నాం అన్నారు. స్థానిక ఎన్నికల్లో మనమందరం ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సత్తా చాటండి. బహుజనులందరూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్న బహుజన అలయ్ ,బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎస్సీ బీసీ ఎస్టీ మైనార్టీల హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ పెరియర్ రామస్వామి లాంటి మహానుభావుల ఆశయాలను కొనసాగించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించి పెట్టిన హక్కులు రిజర్వేషన్లు నేడు ప్రమాదంలోకి నెట్టబడుతున్నాయి అని అన్నారు. మన హక్కుల కోసం నిలబడి కొట్లాడవలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.విద్య రాజకీయ సాంఘిక ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు బీసీ ఎస్టి ఎస్సి మైనార్టీల మైన మనమందరం ఒక్కటై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో స్పెర్మ్ ట్రాఫికింగ్ రాకెట్ భగ్నం..

# డాక్టర్ నమ్రత సహా ఏడుగురు అరెస్టు...



**రంగారెడ్డి జూలై 27 అఖండ భూమి న్యూస్ :** కే.బీ రాజు హైదరాబాద్‌లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో జరిగిన అక్రమ కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి, సంచలన విషయాలను వెలికితీశారు, సెంటర్ నిర్వాహకురాలైన డాక్టర్ నమ్రతతో పాటు ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లు, మరో నలుగురు సిబ్బందిని అరెస్టు చేశారు. అక్రమ సరోగసీ మరియు స్పెర్మ్ ట్రాఫికింగ్‌కు సంబంధించిన ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా ఆందోళన కలిగించడమే కాకుండా, ఫెర్టిలిటీ సెంటర్ల నియంత్రణపై ప్రశ్నలను లేవనెత్తింది. తనిఖీల సందర్భంగా, సెంటర్‌లో స్పెర్మ్ సేకరణ అక్రమంగా జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ స్పెర్మ్‌ను అహ్మదాబాద్‌లోని ఒక ఫెర్టిలిటీ సెంటర్‌కు రవాణా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. స్పెర్మ్ డోనర్లకు రూ.1,000 నుంచి రూ.4,000 వరకు చెల్లించి, అనైతిక పద్ధతులతో సేకరణ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ కార్యకలాపాలు భారతీయ వైద్య పరిశోధన మండలి నిబంధనలను ఉల్లంఘిస్తూ, అవసరమైన లైసెన్స్‌లు లేకుండా జరిగినట్లు తెలిసింది. స్వాధీనం చేసుకున్న 16 స్పెర్మ్ శాంపిల్స్‌ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి అప్పగించి, వాటి చట్టబద్ధతను పరీక్షిస్తున్నారు. అదనంగా, ఈ సెంటర్ గుజరాత్, మధ్యప్రదేశ్‌లలోని ఇతర సంస్థలతో కలిసి పనిచేస్తూ, ఇండియన్ స్పెర్మ్ టెక్ అనే సంస్థ ద్వారా అక్రమ రవాణా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సంస్థ అధికారిక అనుమతులు లేకుండా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన ఫెర్టిలిటీ సెంటర్లలో నైతికత మరియు చట్టపరమైన పరిమితులపై తీవ్ర చర్చకు దారితీసింది. పోలీసులు ఈ కేసును లోతుగా విచారిస్తున్నారు. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ మరియు సరోగసీ నిబంధనల ఉల్లంఘనలపై దృష్టి సారించారు. ఈ రాకెట్‌లో ఇతర సంస్థలు లేదా వ్యక్తుల పాత్ర ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సంఘటన హైదరాబాద్‌లోని ఫెర్టిలిటీ సెంటర్ల నిర్వహణపై కఠిన నిబంధనల అవసరాన్ని హైలైట్ చేస్తోంది, ఇలాంటి అక్రమాలను నిరోధించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సృష్టి ఫెర్టిలీటి సెంటర్‌లో సంచలన విషయాలు వెల్లడించిన డీసీపీ సాధన రష్మీ పెరుమాల్..





**రంగారెడ్డి జూలై 27 అఖండ భూమి న్యూస్ :** సరోగసీ పేరిట చైల్డ్ ట్రాఫికింగ్ పాల్పడుతున్న సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బాగోతం గుట్టు రట్టుఅయ్యింది. ఢిల్లీకి చెందిన మహిళ బిడ్డను కొనుగోలు చేసి రాజస్థాన్ కు చెందిన దంపతులకు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వహకులు విక్రయించిన ట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది,తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు వివరాలను నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాల్, హైదరాబాద్ జిల్లావైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటితో కలిసి సికింద్రాబాద్‌లోని తన కార్యాలయంలో ఆదివారం వెల్లడించారు. గతేడాది ఆగస్టులో ఐవీపీ కోసం సికింద్రాబాద్ లోని సృష్టి ఫెర్టిలీటి సెంటర్ నిర్వహకులు డాక్టర్ నమ్రతను రాజస్థాన్ కు చెందిన దంపతులు గోవింద్ సింగ్, సోనియా సంప్రదించారు. టెస్టుల కోసం రూ.66 వేలు తీసుకొని సరోగసీకి వెళ్లమని డాక్టర్ వాళ్లకు సూచించారు. దంపతుల స్పెర్మ్, అండం తీసుకొని సరోగసి చేస్తామన్నారు. మొత్తం రూ. 30 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. రూ.15 లక్షలు నగదు, మరో రూ.15 లక్షలు చెక్కు ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలోనే గతేడాది ఆగస్టులో రూ.5 లక్షలను నమ్రత బ్యాంక్ ఖాతాకు దంపతులు బదిలీ చేశారు. విశాఖలో టెస్టులు. సెప్టెంబర్ లో సృష్టి సెంటర్ నిర్వహకులు దంపతులను విశాఖకు పిలిపించారు. అక్కడ వారి నుంచి స్పెర్మ్, అండం సేకరించారు. ఈ క్రమంలోనే విడతల వారీగా నగదును బాధితులు డాక్టర్ నమ్రత ఖాతాలలో జమ చేస్తూ వచ్చారు. సెప్టెంబర్ నెలలో సరోగసీ విజయవంతంగా ప్రారంభించామని చెప్పి.. మరికొంత నగదు నమ్రత తీసుకున్నరు. ఈ ఏడాది మే నెలలో మొత్తం నగదును బాధితులు చెల్లించారు. ఒప్పందం ప్రకారం బాధితులు డీఎన్ ఏ పరీక్షలు చేయాలని కోరారు. ఇందుకు నమ్రత నిరాకరించారు. సరోగసీకి అంగీకరించిన మహిళ భర్త ఆదనంగా రూ.3.50 లక్షలు డిమాండ్ చేస్తున్నారని చెప్పడంతో.. రూ.2.50 లక్షలు బాధిత దంపతులు చెల్లించారు. సరోగసీ మోసం.. డబ్బులు మొత్తం చేల్లించిన తర్వాత విశాఖ సృష్టి సెంటర్ ఇన్ చార్జీ కళ్యాణి శిశువు వద్దనుకున్న అస్సాంకు చెందిన గర్భవతి అయినా ఓ మహిళ తో ఒప్పందం కుదుర్చుకున్నారు. పుట్టగానే తన బిడ్డను ఇస్తే రూ.90 వేలు ఇస్తామని చెప్పింది. దీంతో ఒప్పుకున్న గర్భవతి అయిన మహిళను ఢిల్లీ నుంచి ఫ్లైట్ లో విశాఖకు తీసుకు వచ్చారు. మహిళ మగ శిశువుకు జన్మనించింది. సరోగసీ ద్వారా మగ బిడ్డ పుట్టాడని రాజస్థాన్ దంపతులకు ఆ బిడ్డను అప్పగించారు. అనంతరం ఆ బిడ్డకు తమ పోలికలు లేకపోవడంతో.. ఢిల్లీలో శిశువుకు డీఎన్ ఏ పరీక్ష నిర్వహించగా,బిడ్డ తమది కాదని బాధిత దంపతులు గుర్తించారు.శిశువును అసలైన తల్లిదండ్రులకు ఇవ్వాలని తెలిపారు. ఈ క్రమంలో నమ్రత,..బాధితుల ఫోన్ నెంబర్లను బ్లాక్ చేశారు. దీంతో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పై బాధిత దందపుతులు గోపాలపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. శనివారం సృష్టి సెంటర్ లో డీసీపీ రష్మీ పెరుమాల్, డీఎంహెచ్ ఓ డాక్టర్ వెంకటీ, ఆర్డీవో రఘురామ్ లు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రెండు సంవత్సరాల సెంటర్ లావాదేవీలు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇది సరోగసి కాదు.. చైల్డ్ ట్రాఫికింగ్ .. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేశామని..డాక్టర్ నమ్రతతోపాటుమరో ఏడుగురిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీసీపీ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘన... సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వహకులు చాలా నిబంధనలు ఉల్లంఘించినట్లు హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. ఆ ఆస్పత్రికి సరైన అనుమతులే లేవన్నారు. డాక్టర్ సిబ్బంది ఎవరు సరైన నిపుణులు కాదని, ఆసుపత్రి సర్టిఫికేట్స్ కు 2021లోనే గడువు తీరిందన్నారు. మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా ఆసుపత్రిని నడుపుతున్నారు. దీనిపై కోర్టులో కేసులు నడుస్తున్నాయి. అందుకే కోర్టును మూసి వేస్తున్నమని చెప్పిన నిర్వహకులు గుట్టు చప్పుడు కాకుండా నడుపుతున్నారని వెంకటి తెలిపారు.

## గ్రామీణ క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

సూర్యాపేట జిల్లా కబడ్డీ క్రీడాకారుల భవిష్యత్ కార్యాచరణ సమావేశంలో పిలుపునిచ్చిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.



**సూర్యాపేట, జులై 27,(అఖండ బూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో మరుగున పడిపోతున్న గ్రామీణ క్రీడ అయిన కబడ్డీ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారు ముందుండాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగం క్రాస్ రోడ్ వద్ద గల ఓ ఫంక్షన్ హల్ లో ఏర్పాటుచేసిన కబడ్డీ క్రీడాకారుల భవిష్యత్తు కార్యాచరణ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామీణ క్రీడ అయిన కబడ్డీలో రాణించి ఎంతోమంది క్రీడాకారులు ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ రంగాలలో స్థిరపడ్డారని అదేవిధంగా ప్రస్తుతం కనుమరుగవుతున్న ఈ కబడ్డీ క్రీడను అసోసియేషన్ సభ్యులంతా గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసి ఉన్నత స్థాయిలో ఉంచాలని దానికి తాను అన్ని విధాల సహకరిస్తారని హామీ ఇచ్చారు. కబడ్డీ అసోసియేషన్ లో నెలకొన్న సమస్యల గురించి జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అందుకు తాను వ్యక్తిగతంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. కబడ్డీ క్రీడాకారులు ఎవరైనా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లయితే వారికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులు అందరూ కలసి మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు రామచందర్ గౌడ్, రామసాని రమేష్ నాయుడు, గాజుల యాదగిరి, వెంకట రమణాచారి, గుడిపాటి సైదులు, లాల్ మాజార్, రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి, ఇమామ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన లైసెన్స్ సర్వేయర్, గ్రామ పరిపాలన అధికారి పరీక్షలు

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, జూలై 27,(అఖండబూమి న్యూస్) :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా అధికార వికేంద్రీకరణ ధ్యేయంగా, గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించుట కొరకు లైసెన్స్ సర్వేయర్, గ్రామానికి ఒక రెవిన్యూ అధికారిని నియమించేందుకు నిర్వహించిన పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసాయని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని ఎస్ వి డిగ్రీ కాలేజ్ లో జరిగిన లైసెన్స్ సర్వేయర్, గ్రామ పరిపాలన అధికారి పరీక్షల కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్ పరీక్షకి 238 మందికి గాను 195 మంది హాజరు అయినారని 43 మంది గైర్హాజరు అయినారని అలాగే గ్రామ పరిపాలన అధికారి పరీక్షకి 80 మందికిగాను 77 హాజరు అయినారని ముగ్గురు గైర్హాజరు అయినారరని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఏ పిడి వివి అప్పారావు,ఎడి ఎస్ ఎల్ ఆర్ శ్రీనివాసరెడ్డి,ఆర్డీఓ వేణుమాధవరావు,సూపరిటీడెంట్ సంతోష్ కిరణ్,తహసీల్దార్ కృష్ణయ్య, కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 28-07-2025

# శ్రీ శివ సాయి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం







**బాల్కొండ నియోజకవర్గం జూలై 27 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల్ పురానిపేట్ గ్రామంలో ఆదివారం నాడు శ్రీ శివ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఓనర్ డాక్టర్ సాయికుమార్ యాదవ్ అన్నారు.ఆదివారం మండలం లోని పురాణీపేట్ లో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. శ్రీ శివ సాయి హాస్పిటల్ ప్రారంభించి ముందస్తు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరవ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా శివ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, యజమాని డాక్టర్ సాయి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భీంగల్ మండల్ పురాణీపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు ని గ్రామ మాజీ సర్పంచులు తోట శంకర్ బుర్ర దేవేందర్ గౌడ్, వీడిసి అధ్యక్షుడు తోట శ్రీనివాస్, హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ సాయి కుమార్ యాదవ్ కలిసి రిబ్బన్ కట్ చేసి ఉచిత మెగా క్యాంపు ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మేనేజ్మెంట్ డైరెక్టర్ సాయి కుమార్ యాదవ్ మాట్లాడుతూ, హాస్పిటల్ ప్రారంభించి ముందస్తు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరవ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా ఇప్పటి వరకు 24 ఉచిత క్యాంపులు నిర్వహించాము 25 క్యాంప్ పురాణీపేట్ గ్రామంలో పెట్టడం జరిగిందన్నారు.మెగా ఉచిత క్యాంపులో మేము అనుకున్న దాని కంటే ఉచిత క్యాంపుల వల్ల ప్రజలు వచ్చి వైద్యం చేయించుకున్నారు.ఉచిత క్యాంపులో సుమారు 80, మంది చిన్న పిల్లలకు,180, మంది పెద్దలకు ఉచిత క్యాంపులో వచ్చారని వారందరికీ ఉచిత వైద్యం పరీక్షలు చేసి మందులు కూడా ఇచ్చామని ముఖ్యంగా చిన్న పిల్లలు వైద్య పరీక్షల కోసం వచ్చారని అంతేకాకుండా మహిళ డాక్టర్ ఉండడంతో పెద్ద మొత్తంలో మహిళలు కూడా వచ్చి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.ఇకముందు కూడా మండలంలోని ప్రజలు వచ్చి మా ఊరు ఒక హెల్త్ క్యాంపు నిర్మించాలని కోరితే భీంగల్ మండలం లోని గ్రామంలో మా శివ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని ఆసుపత్రి డైరెక్టర్ సాయి కుమార్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా పురాణీపేట్ గ్రామ మాజీ సర్పంచ్ లో తోట శంకర్,బుర్ర దేవేందర్ గౌడ్ వీడీసీ అధ్యక్షుడు శ్రీనివాస్, మాట్లాడుతూ,పట్టణంలో పెద్ద మనసుతో శివ సాయి హాస్పిటల్ వారు ముందుకు వచ్చిసేవ చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు ఉచిత క్యాంప్ నిర్వహించి వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచిత మందులు ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు.జిల్లా కేంద్రంలో కాని వైద్యం శివ సాయి వారు ఇస్తున్న మంచి సేవలు చాలా ఆనందిస్తున్నామని కార్పొరేట్ వైద్యశాలకు తలపించే విధంగా వైద్యం అందుతుందని.ఈ మధ్యకాలంలో కేవలం అనారోగ్యంతో వెళ్తున్నరోగికి డబ్బులతో పాటు ప్రాణాలు మిగులకు పోగా కడుపు శోకం మిగులుతుందని అన్నారు. ఇలాంటి సమయంలో మంచి సేవలు అందిస్తున్న శివసాయి యాజ మాన్యానికి డాక్టర్ లకు అభినందించారు.గ్రామస్తులు ముందుకు వచ్చి సేవను అందరూ ఉపయో గించుకోవడం జరిగిందని తెలిపారు.మా గ్రామం తరపున మేనేజ్మెంట్ డైరెక్టర్ సాయికుమార్ యాదవ్ కు,అన్ని రకాల పరీక్షలు చేసిన వైద్యులకు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గ్రామస్తులు గ్రామ వీడీసీ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు అనంతరం ఉచిత వైద్య అందించిన డాక్టర్ లకు శాలువా తో సత్కరించారు. వైద్యానికి వచ్చిన రోగులను మమ్మల్ని చూసి మాకు మందులు ఇవ్వడంతో చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఉచిత వైద్య చేసిన డాక్టర్లను దేవుడు చల్లగా ఉంచాలని కోరుకున్నారు.ఉచిత క్యాంప్ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ లు, జనరల్ సర్జరీ ఫిజియోషన్ డాక్టర్ సూర్య నారాయణ, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. జైపాల్, గర్భిణి శ్రీ వైద్య నిపుణులు డాక్టర్.ప్రదీప్తి డాక్టర్ అనిల్ కుమార్, క్రిటికల్ కేర్ జనరల్, డాక్టర్ లతో వైద్యం అందించడం జరిగిందని మేనేజ్మెంట్ సాయికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు సుంకరి నడిపి గంగాధర్, శ్రీరామ్ భానుచందర్,బి.రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్ స్వామి, కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు సుంకరి గాంధీ, మూత లింబాద్రి, డి.సురేష్,చారి, ప్రశాంత్, చింటూ,ఆస్పత్రి సిబ్బంది, షాబుద్దీన్, సయ్యద్ అదనాన్ సమీ, అలాం, రాజు, ప్రకాష్, కృష్ణ,నందిని మౌనిక, సత్యమని, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల ఐక్యత కోసం కలసి పోరాడుదాం..!







**షాద్ నగర్ నియోజకవర్గం జూలై 27 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైంది జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ సభలో సభ్యత్వం తీసుకున్ననంతరం ఆయన మాట్లాడారు. ఏ పార్టీలకు రాజకీయాలకు సంబంధం లేకుండా యూనియన్లు ఉన్ననాడే జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని అన్నారు. పవిత్రమైన ఈ వృత్తిలో కొనసాగే వారు ఈ వృత్తికి మచ్చ తేకుండా మంచి పేరు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. స్వతహాగా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఇది కేవలం ఎంతో ఆసక్తితో చేసే ఉద్యోగం అని దీనివల్ల ఆర్థికంగా ఆశించడం తగదని పేర్కొన్నారు. ఇతర పనులు చేసుకుంటూనే ఈ వృత్తిలో కొనసాగాలని దీనిపైనే ఆధారపడితే కుదరదని తెలిపారు. ఈ వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న వారందరూ ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని వృత్తి పరంగా ఎదురయ్యే ఆటంకాలను అధిగమించాలని ఆయన సూచించారు. జాగ్రత్తగా మసులుకోవలసిన అవసరం ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ ఫెడరేషన్ సంఘంలో ఉమ్మడి జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా ఆ తర్వాత రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉందని తిరిగి సొంత యూనియన్ కు రావడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో.. భవాని వేణు గోపాల్, టంగుటూరి సంజయ్ కుమార్, సరపు రమేష్ కుమార్, స్థానిక అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, నరేష్, మన్సూర్ అలీ ఖాన్,లక్కాకుల రమేష్, రాజేష్, బొబ్బిలి ప్రవీణ్, సురేష్, బాలు, రుక్కయ్య, యాదయ్య, మధు, రవి, మసలీయుద్దీన్, ప్రభాకర్, ఆనంద్, వహీద్, మల్లేష్,దిశ ఆర్కే, విష్ణు,అశోక్ చక్రవర్తి,రమణ గౌడ్,లక్ష్మణ్,ఆంజనేయులు,రాజశేఖర్,నరేందర్,వెంకటేష్,లక్ష్మణ్,బండి గోపాల్, రవి కుమార్,వెంకటయ్య, హర్షద్, మూయిస్, కృష్ణ, సాయి, భైరవుని మహేష్, బూర్గుల రమేష్,రాజమౌళి రవీందర్ దర్శనం శంకర్,బాలు(ఎస్బి),చందర్ రాజ్,దర్శనం శంకర్, శ్రీహరి రాజు,జగన్, సందీప్, అశోక్, మల్లలం రాము,ఇక్బాల్,ఆలుగొండ సీనయ్య, ప్రవీణ్, శ్రీకాంత్, ఆంజనేయులు, మాజీద్, చంద్రశేఖర్, రాజు నాయక్. అరుణ్ కుమార్,ధర్మపాల్ సింగ్,రాజేందర్,ఖాజా షబ్బీర్,బాలేశ్వర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# అవతారం అంటే ఏమిటి?దశావతారాలు

## కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** అవతారం అంటే ఏమిటి?దేవుడు అవతారం ఎందుకు ఎత్తుతాడు.విష్ణువు రాముని గా భూమిపై 'అవతరించాడ'ని అంటారు కదామరి రామునిగా భూమిపై ఉన్న ఆ కాలంలో వైకుంఠములో విష్ణువు ఉన్న ట్లా? లేనట్లా? అవతారం అన గా దిగుట, పైనుండి క్రిందికి వచ్చుట. దేవుడు మనుష్యాది రూపాలను ఎత్తటం అవతార మంటారు. దేవుడు అవతార మెత్తడం అనగా పైనుండు దేవుడు లోక క్షేమము కొరకు భూలోకం వచ్చెనని అర్థం. ప్రపంచమందు అధర్మం ఎక్కు వైనపుడు చెడ్డవాళ్లను శిక్షిం చటానికి, మంచి వాళ్లని రక్షిం చటానికి భగవంతుడు పశు పక్షి మనుష్యాది రూపాలలో భూమిపైన అవతరించునని నమ్మకం.విష్ణువు మత్స్య కూర్మాది అవతారాలు ఎత్తెనని పరమ విజ్ఞానము. ఈ కల్పన లన్నింటికీ దేవుడు మానవుల కు ఉపకారము చేయాలంటే భౌతిక రూపం ధరించడం అవ సరం అన్న కల్పన ఆధారం. ప్రజలు అనేక విధాల ఆపదలు వచ్చినప్పుడు భగవంతుడు వారి ఆపదలను తొలగించుట కు భౌతికరూపం ధరించుననే నమ్మకం అవతారకల్పనకు మూలాధారం. ప్రజలకు దుష్టు లచే ఆపద కలిగినప్పుడు ఇంద్రాది దేవతలు విష్ణువు వద్దకువెళ్ళిమొరపెట్టుకోవటం, ఆయన వాళ్లకు అభయమిచ్చి పంపటం, సరైన సమయం చూసుకొని భౌతిక రూపంలో భూమిపై అవతరించి దుష్టశిక్ష ణ చేయటం చాలామటుకు అవతారకథలప్రధానఇతివృత్తం.అవతారాలు కేవలం త్రిమూర్తులకు, ఆదిదేవతలకే పరిమితం కాలేదు. దేవతలు, రాక్షసులు, యక్షులు, అప్స రసలు, చివరకు మానవులు కూడా అవతారమెత్తవచ్చు. ప్రస్తుతం మనం 'రామునిగా విష్ణువు అవతరించాడు కదా! మరి అవతార పరిసమాప్తి అయ్యేంత వరకు వైకుంఠము లో విష్ణువు ఉన్నట్లా? లేనట్లా?' అనికదాతెలుసుకోవాలనుకుంటున్నాము. ఈ విషయంతెలు సుకొనే ముందు ఒక ఉదాహర ణపరిశీలిద్దాము.ఉదాహరణకు పది సమానమైన ప్రమిదలు లో సమానమైన వత్తులు నిం పి, సమానమైన నూనె పోసి ఒక ప్రమిదను వెలిగించి, ఆ ప్రమిద తో మిగిలిన ప్రమిదలు వెలిగించి ఆ ప్రమిదల వరుసల లో పెట్టిబీ వేరొకరిని ఈ ప్రమిద ల వరుసలోని ఏ ప్రమిద తో నేను దీపం వెలిగించానో చెప్ప గలవా అంటే ఆ వ్యక్తి చెప్పగల దా?ఆ వ్యక్తే కాదు ఏ వ్యక్తి కూ డా చెప్పలేదుకారణం మిగిలిన ప్రమిదలను వెలిగించిన తొలి ప్రమిదవెలుగుతగ్గిపోదుమిగిలిన ప్రమిదల వలెప్రకాశిస్తుంది. కాని ఆ మిగిలిన ప్రమిదలకు తెలుసుబీ తనను వెలిగించిన ఆ దీపం ఏదో.ఆధునిక శాస్త్ర పరిశోధనలలో ని 'క్లోనింగ్' ప్రక్రి య గురించి మనకు అందరికీ తెలుసుకదాఅలాగేనారాయణుడు అవసరమైనప్పుడు తనకు ప్రతి రూపమైన అవతారాన్ని భూమిపైన అవతరింప జేస్తూ ఉంటాడు. విష్ణువు ఎన్ని అవతారాలు ఒకేసారి ఎత్తినాబీ విడి విడి గా ఎత్తినా తన అస్తిత్వం కోల్పో దుతన అసలు రూపంతో వైకుంఠమ్ లో దర్శన మిస్తూనే ఉంటాడు... విష్ణువు నుండి ఉద్భవించినఈఅవతారములు తమ అవతార పరిసమాప్తి చెందిన తరువాత తమమూల అవతారమైనశ్రీమన్నారాయణుడి లో విష్ణువు లో ఐక్య మందుతాయి.ఒకసారి ఐక్య మందినా కూడా భక్తుల కోరిక మేరకు మరల, మరల అవే రూపాలతోఅవసరమైనప్పుడు దర్శనమిస్తూనే ఉంటాయి. ఈ విధంగా అయ్య గారే విష్ణు మూర్తేకాకుండాబీ అమ్మగారు కూడా లక్ష్మిదేవి,భూలోకం పై అవతరించారుబీ అవతరిస్తారు. అలాగే శివపార్వతులు,మిగిలి న దేవతలు సందర్భాన్ని బట్టి భూలోకం పై అవతరిస్తూ ఉంటారు.

# ఆగస్టు 10 న బోనాల పండుగ,



## మూడు రోజులపాటు కొనసాగనున్న పండగ,

## వసతులు కల్పిస్తున్నాం. దేవాలయ కమిటీ.

**సూర్యాపేట,జూలై 27 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణ టాకీస్ సమీపంలో గల ఊర ముత్యాలమ్మ దేవాలయం లో ఆగస్టు 10 వ తేదీన ఆదివారం శ్రీ ఊర ముత్యాలమ్మ వారి బోనాల పండుగ ను నిర్వహించనున్నామని దేవాలయ కమిటీ వారు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ముత్యాలమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ బాధ్యులు మాట్లాడారు.ఆషాఢ మాసం ముగిసిన నేపథ్యంలో శ్రావణ మాసంలో బోనాల పండుగ జరపడం ఆనవాయితీగా వస్తుందని అందుకే పెద్దలంతా చర్చించి బోనాల పండుగ తేదీని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకుంటూ బోనాల పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.ఎంతో ప్రసిద్ధి చెందిన కృష్ణ టాకీస్ వద్దగల ఊర ముత్యాలమ్మ దేవాలయానికి ప్రజలు అధిక సంఖ్యలో బోనాలతో వస్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టులో 10 వ తేదీన ఆదివారం జరిగే ముత్యాలమ్మ తల్లి బోనాల పండగ సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ వారు స్పష్టంచేశారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులు భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది ద్వారా దేవాలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. బోనాల పండుగ మూడు రోజులపాటు జరగనున్నదని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో బోనాల పండుగలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఊర ముత్యాలమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడు సారగండ్ల రాములు,సెక్రటరీ గుంటి సైదులు, ఉపాధ్యక్షురాలు ఇండ్ల వెంకట లక్ష్మమ్మ,మాజీ కౌన్సిలర్ ఆకుల లవకుశ,కాంగ్రెస్ నాయకులు కొల నాగరాజు,కొల యాదగిరి,కొల లక్ష్మయ్య,మెడ బోయిన సోమరాజ్ ,నకరబోయిన లింగయ్య, నాగరాజు, నూకల నాగరాజు ,నర్రా పరుశురాములు, బసవయ్య,బాదరా బోయిన జానయ్య, సందనబోయిన రాములు,నక్క వేణు గోపాల్,కందుల రాఘవులు, కొల సుభద్ర, పిట్టల శ్రీను,సారగండ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి లీడర్ శిక్షణ తరగతుల కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ని కలిసిన కామారెడ్డి జిల్లా జాగృతి యువజన సీనియర్ నాయకులు జొన్నల రాము



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ జాగృతి లీడర్ నాయకత్వ శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా హాజరయ్యారు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ఉమ్మడి నిజామాబాద్ %డ% కామారెడ్డి జిల్లా స్థానిక సంస్థ ల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ లో 33 జిల్లా ల, మరియూ 119 నియోజకవర్గ ల నుండి తెలంగాణ జాగృతి యువకులు స్టూడెంట్స్ మహిళలు వచ్చారు.ఎమ్మెల్సీ కవిత మట్లాడుతూ.. లీడర్ అనే వాడు ఎలా ఎదగాలో జాగృతి నాయకులకు మహిళల నాయకురాలకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యం నా లక్ష్యం మిమల్ని లీడర్ చేయడం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన చారి,తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సంపత్ గౌడ్, తెలంగాణ జాగృతి స్టూడెంట్ రాష్ట్ర అధ్యక్షులు రాము యాదవ్ జాగృతి నాయకులు పాల్గొన్నారు

## సీఎంపై అనుచిత వ్యాఖ్యలు

# చేసిన కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం మండల కేంద్రం దోమకొండలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు అసెంబ్లీకి రాకుండా స్పీకర్ చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు బహిరంగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పి ఎమ్మెల్యే పదవి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు సీతారామ మధు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు రామస్వామి గౌడ్ అరే నరసయ్య నల్ల శ్రీనివాస్ శంకర్ రెడ్డి నర్సారెడ్డి గోపాల్ రెడ్డి ఆశ పోయిన శ్రీనివాస్ సిద్ధారెడ్డి కొండ అంజయ్య షమీ సిద్ధ రాములు రాజేందర్ రమేష్ నాగారపు రాములు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వ్యక్తికి తీవ్ర గాయాలు



**బెల్లంపల్లి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల్ చెంద్రవెల్లి గ్రామానికి చెందిన మేడి వినయ్ (20) వృత్తి కులీ నివాసం చెంద్రవెల్లి గ్రామం అను యువకుడు ఆదివారం రాత్రి సుమారు 8గంటల సమయంలో తన ఇంటినుండి బైక్ పై బెల్లంపల్లి వైపు వస్తుండగా బుధ గెస్ట్ హౌస్ సమీపంలోని సాయిబాబా ఆలయం ఎదురుగ గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో వినయ్ బైక్ మీద నుండి ఎగిరి పడగా అతనికి గొంతులో తీవ్రగాయం అయ్యింది.అటుగా వెళుతున్న వ్యక్తులు చూసి 108 కి కాల్ చేయగా 108 రావడం ఆలస్యం కావడంతో ప్రయివేట్ అంబులెన్సు ను పిలిపించి అతడిని బెల్లంపల్లి ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.అక్కడినుండి మెరుగైన వైద్యకోసం మంచిర్యాల లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు..

# కడియాల కుంట తండాలో ఘనంగా బోనాల ఉత్సవాలు



**షాద్ నగర్ నియోజకవర్గం జూలై 27 (అఖండ భూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల పరిధిలోని కడియాలకుంట తండాలో ఈరోజు బోనాల పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తాండకు చెందిన గిరిజన మహిళలు తమ యొక్క బంజారా డ్రస్సులతో బోనాలు ఎత్తుకొని బంజారా డాన్సతో పాటలు పాడుకుంటూ సేవాలాల్ ,మేరామా యాడి గుడి వరకు వెళ్లారు. అనంతరం సేవాలాల్ బాపుకి భోగ్ బండారు సమర్పించిన అనంతరం మేరామా యాడికి బోనాలు సమర్పించారు. తండ ప్రజలను సుఖసంతోషాలతో తోపాటు పాడిపంటల్లో తమకు తోడు నీడై ఉండాలని ఆ దేవుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ మాజీ డిప్యూటీ సర్పంచ్ రెడ్యానాయక్ మాజీ వార్డ్ నెంబర్ తవ్ సింగ్, పీర్య నాయక్, సేవ్యా నాయక్, రాంచందర్ నాయక్, శంకర్ నాయక్, మోహన్ నాయక్, రెడ్యా నాయక్, రాజు, రమేష్, శ్రీను గ్రామ పెద్దలు యువకులు మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రామ్‌సింగ్ కుటుంబాన్ని పరామర్శించిన అనిల్ కుమార్, మోహన్ రెడ్డి

## కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ



**బాల్కొండ నియోజకవర్గం జూలై 27 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం రహత్ నగర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ధరావత్ రామ్‌సింగ్ ఇటీవల కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ మాజీ శాసనసభ్యుడు తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మరియు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాబోయే రోజుల్లో రామ్‌సింగ్ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు రాజు, యువజన జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు, బంజారా నాయకుడు చంద్రు నాయక్, ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, వైస్ చైర్మన్ నర్సారెడ్డి, బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ముప్కల్ మండల అధ్యక్షుడు ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి దాడిలో లేగదూడ మృతి





**బెల్లంపల్లి జూలై 27 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట్ మండలం ధర్మరావుపేట సెక్షన్ పరిధిలోని వెంకటాపూర్ బీట్ రొట్టెపల్లి అటవీ శివారు ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం మేతకు వెళ్లిన పశువులపై పులి దాడి చేసి ఆవు దూడను చంపింది.అటవీ క్షేత్రాధికారి బెల్లంపల్లి పూర్ణచందర్ వివరాల ప్రకారం గోండు గూడకి చెందిన కురిసేంగ అచ్యుత్ రావు యొక్క లేగదూడను పెద్దపులి చంపివేసిందని వారు తెలిపారు. బాధితుడికి నష్టపరిహారం త్వరలోనే చెల్లిస్తామని అటవీ ప్రాంతంలోకి పశువుల కాపరులు సమీప పంట చేనులో పనికి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పెద్దపులికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించినచో అటవీ శాఖ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.సమీప గ్రామాలలో దప్పు చాటింపును చేయించడం జరిగిందని తెలిపారు...

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559